# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 12, జూలై 2025 16 పేజీలు




## బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

2 లో..



# మోసపోతున్న.. వినియోగదారులు!

2 లో..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

నమ్మకంతో వినియోగదారులు షాపులలోకొచ్చి వారికి సంబంధించిన వస్తువులు కొనుగోలు చేయగా అవి నకిలీవని తేలడంతో మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అమ్మ్యాల్యలకు ఆశపడుతూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం నకిలీ వస్తువులు నకిలీ ఆహారపదార్థాలు విగ్రహాలు చేయవద్దని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని ఆదేశాలున్నప్పటికీ అధికారులు మాత్రం ఎ లాంటి తనిఖీలు చేయకపోవడం చేసిన నకిలీ వస్తువులు దొరికినప్పటికీ కేసులు నమోదు చేయకపోవడంతో రాజస్థాన్ వ్యాపారులు విచ్చలవిడిగా మకిలి వస్తువులు వ్యాపారాలు చేస్తున్నారు.

జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల , మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా, 20 మండలాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో అనేక షాపులు ఉండగా ఐదు మున్సిపాలిటీలతోపాటు మండల కేంద్రంలో కిరాణా షాపులు ప్లాస్టిక్ షాపులు, విద్యుత్ షాపులో స్వీట్ షాపులు అనేకంగా ఉన్నాయి. విద్యుత్ షాపులలో మొగిలి పైపులు నకిలీ వైర్లు స్విచ్ బోర్డులు తోపాటు అనేక పరికరాలు ప్లాస్టిక్ షాపులలో ప్లాస్టిక్ వస్తువులు కిరణా షాపులలో నకిలీ గోధుమపిండి చక్కెర ఛాయా పత్తి ఆహార పదార్థాలు అలాగే నకిలీ విద్యుత్తు కరెంటు మోటార్లు తోపాటు అనేక వస్తువులు నకిలీవి అమ్ముతున్నారు.వినియోగదారులుజీవితకాలం

- రాజస్థాన్ వ్యాపారుల ఇష్టారాజ్యం
- నకిలీ వస్తువుల విక్రయాలు
- నకిలీ విద్యుత్ పరికరాలు
- కిరాణం వస్తువులు, ఆహార పదార్థాలు,ప్లాస్టిక్ వస్తువులు
- నకిలీ విద్యుత్తు వ్యవసాయ మోటార్లు విక్రయాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు




2 లో..

## పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్..

# అందని ద్రాక్షేనా?

- విద్యా సంవత్సరం ప్రారంభమై, నెల రోజులైనా ప్రారంభం కానీ బిఏఎస్ ప్రవేశాలు
- కొర్రీలు పెడుతున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, ?

ఎండపల్లి, ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2008 లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిఏఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లక్ష్యం నిధులలేమితో నీరు గారుతుంది.ప్రభుత్వం గత పెండింగ్ బకాయిలు ఉండడంతోనే ,ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఈ స్కీము ను అమలు చేయడానికి విముఖత వ్యక్తం చేస్తున్నాయి.ఇప్పటికే పెండింగ్ బకాయిలు ఉన్నాయని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు చెబుతున్నాయి.



2 లో..

# పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ అవసరం

- ప్రతి డివిజన్‌లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్, రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష
- రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలని లెక్టర్, రామగుండం కార్పొరేషన్

## మోసపోతున్న వినియోగదారులు

(మొదటి పేజీ తరువాయి..)

మన్నికగా ఉండాల్సిన ఇంటి నిర్మాణ సామాగ్రి, డూప్లికేట్ ఇవ్వడం వల్ల ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తున్నాయి..ఉదాహరణ షార్ట్ సర్క్యూట్ వాటర్ లీకేజ్,ఇంకా అనేక ప్రమాదాలకు దారితీస్తాయి..జగిత్యాల పట్టణంలోని టవర్ ప్రాంతంలో కొత్త బస్టాండ్ ప్రాంతంలో నకిలీ పైపులు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ వినియోగదారుడు తన కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి అవసరమైన ప్లంబింగ్ సామాగ్రిని ఇదే షాప్ నుండి కొనుగోలు చేసినట్టు తెలిపారు.అతను చెప్పిన వివరాల ప్రకారం, ఓ కంపెనీకి చెందిన 25 పైపులు కొనుగోలు చేయగా, చివరికి మిగిలిన ఐదు పైపుల్లో నకిలీ అనుమానంతో ప్లంబర్‌ను సంప్రదించగా, వాటిలో రెండు ఒరిజినల్, మూడు నకిలీ అని తేలినట్టు సమాచారం. మిగిలిన పైపులు ఇప్పటికే ఇళ్ల నిర్మాణంలో వినియోగించబడినవిగా తెలిపారు.వినియోగదారుడు షాపు యజమానిని నిలదీయగా, "మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ నిరక్ష్యంగా స్పందించినట్టు పేర్కొన్నారు ఇదే షాప్ నుండి గత ఆరు నెలల క్రితం బ్రాండెడ్ కంపెనీకి చెందిన వైరింగ్ కోసం అడిగినపుడు, అదే పేరుతో నకిలీ వైరింగ్ సరఫరా చేశారన్న ఆరోపణ కూడా ఒక వినియోగదారుడు చేసినట్టు తెలుస్తోంది.ఇంతే కాకుండా ఈ రాజస్థాన్ వ్యాపారులు ఎక్కువ శాతం ఉన్నట్లు వస్తువులే తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుండి చిప్స్, గోధుమపిండి, కురుకురే తదితర చిన్న పిల్లలు తినే వస్తువులపై ఎలాంటి వివరాలు లేకుండా సరఫరా చేస్తూ విక్రయాలు చేయగా ఇతర వ్యాపారులు వారిని గుర్తించి వాహనంతో సహా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు అయినాయి.అయినా రాజస్థాన్ వ్యాపారాలు నకిలీ వస్తువులు విక్రయాలు ఆపడం లేదు. దీంతో వినియోగదారులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్, విజిలెన్స్, సేల్ ట్యాక్స్, అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదులు చేసిన సంబంధిత వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జగిత్యాల జిల్లాలో నకిలీ కిరాణా వస్తువులు విద్యుత్తు వైర్లు పైపులు ప్లంబర్ స్వీట్ షాపులలో స్వీట్లు కిరాణా సమానులు తో పాటు తదితర ఆహార పదార్థాలు నకిలీ వస్తువులు విక్రయాలు చేస్తున్న సంబంధిత రాజస్థాన్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు

## పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అందని ద్రాక్షేనా....?

(మొదటి పేజీ తరువాయి..)

అయితే పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఎస్సీ ఎస్టీలు కావడం విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇంకా ఈ స్కీం పై ప్రైవేటు పాఠశాల యజమాన్యాలకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం విద్యార్థుల తల్లిదండ్రుల్లో అయోమయం నెలకొంది. ఒకవైపు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఈ స్కీం అమలుపై నిలి నీడలు అలుముకున్నాయి,బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ లో భాగంగా పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య తో పాటు వసతి సదుపాయం ప్రభుత్వం కల్పిస్తున్నది.1 వ తరగతి డే స్కాలర్స్ కు 28 వేల రూపాయలు,5 వ తరగతి రెసిడెన్షియల్ కు విద్యార్థికి 42వేల రూపాయల చొప్పున పాఠశాల విద్యాసంస్థలకు ప్రభుత్వం విడుదల వారీగా ఫీజు చెల్లిస్తున్నది, అయితే ఈ స్కీం సంబంధించి పెండింగ్ బిల్లులు ఉన్నాయని, బిల్లులు చెల్లించక పోవడం తో ఈ స్కీమును అమలు చేయడం లేదని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు బాహాటంగా చెబుతున్నాయి కానీ ప్రభుత్వం ఇంతవరకు అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో అటు విద్యార్థులు ఇటు విద్యార్థులు తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారు, ఇకనైనా ప్రభుత్వం నుండి బి ఏ ఎస్ స్కీం ప్రవేశాలపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ప్రవేశాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ అవసరం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీతో కలిసి రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. నగర కార్పొరేషన్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. అనంతరం శివాజీ నగర్ మార్కెట్ ఏరియా, కళ్యాణ్ నగర్ విద్యుత్ క్లెన్ పనులు, ఊర్వసి టాకీస్, సిరి ఫంక్షన్ హాల్ సమీపంలోని అడ్డగుంటపల్లిలో నిర్మాణం అవుతున్న డ్రెయిన్ డి సిల్టింగ్, మార్కండేయ కాలనీ, శాలపల్లి రోడ్డు ప్రాంతాలలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మురుగు కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్‌గా చేయాలని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాలని, అవసరమైన ఫాగ్గింగ్ యంత్రాలను అదనంగా కొనుగోలు చేయాలని,దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శివాజీ నగర్ మార్కెట్ ఏరియా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని, బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్ లో మాత్రమే అమ్మేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఊర్వసి టాకీస్ సమీపంలోని డ్రెయిన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ వద్ద డ్రెయిన్ డి సిల్టింగ్ పనులు పరిశీలించి వాన కాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ్ నగర్ లో విద్యుత్ పనుల తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మార్కండేయ కాలనీ రోడ్డు వద్ద ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని అన్నారు. శాలపల్లి రోడ్డు వద్ద 2 కోట్లతో నిర్మాణం అవుతున్న సిసి రోడ్ల పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన, నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి సంపక్తి భోజనం

సుల్తానాబాద్ ప్రభాతవార్త

మండలంలోని కదంబాపూర్, తొగర్రాయి గ్రామాలలో శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిసి రోడ్లకు శంకుస్థాపన నిర్వహించారు. పలు గ్రామాలలో ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోసి వారికి ఇంద్ర మహిళ మంజూరి పత్రాలను అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వంసిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. కదంబాపూర్, తొగరాయి గ్రామాలలో కోటి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలా నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల



నిర్మాణానికి ప్రహరీ, ఇందిరమ్మ గృహలకు భూమి పూజ కదంబపూర్ లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు.పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులు గా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ మండల ఆ చిలుక సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు సాయిరి మహేందర్, దన్ నాయక్ దామోదర్ రావు,, వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లేపల్లి జానీ, ధన నాయక్ శ్రీనివాసరావు, పన్నాల రాములు, అమీరి శెట్టి రాజలింగం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం**

**42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంలో సంబురాలు..**

**ఇందిరా భవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ..**

**టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ..**

**రాహుల్ గాంధీ ఆలోచన విధానం అమలు అందరి బాధ్యత..**

**బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తా..**

**మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి..**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు.స్థానిక ఇందిరా భవన్ లో టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీ గా తరలివెళ్ళి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఎన్నికల ప్రణాళిక లో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర పైకి తీసుకు వచ్చామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటుశాసన మండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపినారు.బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారనీ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉండగా, చలనం లేదు.ఏ బిల్లు పై అయినా మూడు నెలల్లోపూ నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పిన నేటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరి ప్రకటించలేదన్నారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేయాలి.బీసీ రిజర్వేషన్ పెంపు పైభారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది.రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించేలాఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు కాగా, తెలంగాన రాష్ట్ర ఏర్పాటు అనంతరం 22 శాతం కుదించబడింది.గత ప్రభుత్వం జగిత్యాల మండల పరిషత్ అధ్యక్ష పదవి బలహీన వర్గాలకు కేటాయించినా చట్టంలోని సాంకేతిక లోపాలు సవరించలేదు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, చట్టంలో మార్పులు చేసి, బలహీన పార్టీ హక్కులు కాపాడామని స్పష్టం చేశారు.ప్రపంచంలో అగ్రగామిగా నిలువడానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమీ కారణం.రాజ్యాంగ విలువలను కాపాడినవారే నిజమైన భారత పౌరులు..రాజ్యాంగాన్ని కాపాడితేనే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది.బలహీన వర్గాల ప్రజలకు జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కట్టుబడి ఉన్నామని, రాహుల్ గాంధీ ఆలోచన విధానం అందరికీ ఆదర్శం.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకుఆటంకాలు సృష్టిస్తే బలహీన వర్గాల ద్రోహి గా మిగిలి పోతారు.సామాజిక న్యాయం సాధన దిశగా నా వంతు గా కృషి చేస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతో ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పొలాస నందయ్య రాజేందర్, నరసయ్య గుండె జగదీశ్వర్ దుర్గయ్య , కురిసిద్, నాయకులు కార్యకర్తలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు

# రిజర్వేషన్‌తో బీసీల రాజకీయ అభివృద్ధి

◆బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

◆ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు .జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో శుక్రవారం విలేకరుల విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా పార్టీ కార్యాలయం లో స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.సందర్భంగా ఎమ్మెల్యే సంధి కూడా మాట్లాడుతూస్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం అనేది చారిత్రాత్మక నిర్ణయం.1లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో కుల గణన చేయటం జరిగింది.కేంద్రం సైతం జన గణన లో కుల గణన కూడా కలపడం రాష్ట్ర ప్రభుత్వ కష్టానికి,నిబద్ధతకు దక్కిన గుర్తింపు.బీసీ రిజర్వేషన్,కుల గణన అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి42 శాతం బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ లో అమోదం తెలపడం తనకు ఈ సువర్ణ అవకాశం రావడం అదృష్టం గా భావిస్తున్న.జగిత్యాల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న.రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్రం రాజ్యంగా సవరణ చేయాలి. మున్సిపల్,పంచాయతీ ఎన్నికల లో రిజర్వేషన్ బీసీ లకు రాజకీయ ఎదుగుదలకు ఒక గొప్ప అవకాశం.ముఖ్యమంత్రి అగ్ర వర్ణాలకు చెందిన బీసీ పక్షపాతి పథకాలు,కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. గతంలో గంగపుత్రులకు చెరువులపై, గౌడ కులస్తులకు చెట్టుపై,రజకులకు దోబి ఘాట్ హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.నేడు వ్యవసాయ రంగ అభివృద్ధికి బాగ్రానంగల్ ప్రాజెక్ట్ నిర్మాణం.జగిత్యాల కేంద్రం గా కాడా ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణ కు గుండె కాయగా ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది.రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ కి అనుగుణంగా నేడు బీసీ రిజర్వేషన్ .స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు కానుంది.గత ఎన్నికల్లో సైతం బీసీ ఎస్సీ ఎస్టీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయటానికి బి ఫాం లు ఇచ్చి పెద్ద పీట వేయటం జరిగింది.కేంద్ర ప్రభుత్వం ను కోరుతున్నా గతంలో తమిళ నాడు కి ఇచ్చిన రిజర్వేషన్ సవరణ తెలంగాణ కు కూడా అమలు చేయాలి.బీసీ రిజర్వేషన్ కమిటీ ,ఉప సంఘం, సభ్యులు,మంత్రులు,క్యాబినెట్ సభ్యులు,ముఖ్యమంత్రి గారికి బీసీ ల పక్షాన ధన్యవాదాలు.గురువారం రోజు బీసీ లకు ఒక సంతోషకరమైన, మరపు రాని రోజు అని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.వెంట జగిత్యాల నియోజకవర్గ నాయకులు మోర హనుమాన్లు, గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, బాల ముకుందం ,అడువాల లక్ష్మణ్, రవీందర్రావు, గన్నెరాజిరెడ్డి ,కాటిపల్లి గంగారెడ్డి ,రాజేందర్ రెడ్డి మనోహర్ రెడ్డి,క్యాదసు నాగయ్య,చెట్పల్లి సుధాకర్,అంకం సతీష్ ,శేఖర్ గౌడ్, ముసుకు నారాయణరెడ్డి, గంగ రాజం, కుసరి అనిల్, వీరబత్తిని శ్రీను, రవీందర్ రెడ్డి, గోడిసెల గంగాధర్ , రౌతుగంగాధర్, రామ్మోహన్రావు, శ్రీనివాస్ గౌడ్,కట్టరాజేందర్ ,గంగారెడ్డి, బిక్షపతి, జింబర్తి రాజ్ కుమార్ ,క్యాదసు నవీన్, సొల్లు సురేందర్, సుశీల్, హరీష్ ,మల్లారెడ్డి, సుధాకర్ రావు ,ప్రవీణ్ రావు,రవి ,ప్రవీణ్ ,గంగాసాగర్ ,తదితరులు పాల్గొన్నారు

## 50 మందికి జైలు శిక్ష, జరిమానాలు

### - 24 మందికి జరిమానాలు

వేములవాడ, ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 50 మందికి జైలు శిక్షతోపాటు జరిమానాలు, మరో 24 మందికి జరిమానాలు విధిస్తూ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10వేల జరిమానా, 20 రోజుల జైలు శిక్ష, ఇద్దరికి 3వేల జరిమానా 10 రోజుల జైలు శిక్ష, ముగ్గురికి 3వేల జరిమానా, 7 రోజుల జైలు శిక్ష, 20 మందికి 5వేల జరిమానా, రెండు రోజుల జైలుశిక్ష, 13 మందికి 3వేల జరిమానా, రెండు రోజుల జైలు శిక్ష, ఆరుగురికి 3వేల జరిమానా, ఐదు రోజుల జైలు శిక్ష, నలుగురికి 5వేల జరిమానా, రెండు రోజుల జైలు, ఒక్కొక్కరికి 3 రోజుల జైలు శిక్ష, 19 మందికి 3వేల జరిమానా, 5 గురికి 5వేల జరిమానా విధిస్తూ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్లు వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ వివరించారు. కోర్టులో హాజరు పరిచే ముందు వారికి ట్రాఫిక్ ఆర్ఎస్ఐ వేములవాడ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద మాట్లాడుతూ ప్రతి రోజూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడపుతూ పట్టుబడిన వ్యక్తులపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సిపిఐ రాష్ట్ర కమిటీ సమావేశంలో జిల్లా రిపోర్ట్ ను ప్రవేశపెట్టిన సిపిఐ జిల్లా కార్యదర్శి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

హైదరాబాద్ సి కె రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సమావేశంలో పెద్దపల్లి జిల్లా రిపోర్టును సిపిఐ జిల్లా కార్యదర్శి పెట్టారు. జిల్లాలో 14 మండలాలు ఉండగా, వాటిలో పార్టీ నిర్మాణంలో ఉన్నవి 12 మండలాలు కాగా, భవిష్యత్తులో 14 మండలాల్లో పార్టీ నిర్మాణం మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈనెల 17 న పెద్దపల్లి జిల్లా 4 వ మహాసభలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విళీ గార్డెన్లో జరగనున్న ఏం తెలిపారు. జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సదానందం పిలుపునిచ్చారు.

## ఐదు ధాన్యం లారీలు సీజ్ ..కేసు నమోదు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మిల్లుల నుంచి ధాన్యాన్ని తరలిస్తున్న 5 లారీలను పౌరసరఫరాల శాఖకు చెందిన టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివారులోని సౌభాగ్య లక్ష్మి అనే బియ్య మిల్లుతోపాటు మరో మిల్లు నుంచి సదరు యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం రాత్రి ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా ఉన్నతమైన సమాచారం మేరకు ఐదు లారీలను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం పట్టుబడిన లారీలను అదుపులోకి తీసుకొని సంబంధిత మిల్లులో శుక్రవారం ఉదయం జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ తనిఖీలు చేపట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ఏ మేరకు దాన్యం వచ్చాయి.. మిల్లులో ఎంత మేరకు నిలువలు ఉన్నాయని దానిపై ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మిల్లుకు ధాన్యాన్ని కేటాయించిన తర్వాత వాటిని ఇతర ప్రాంతాలకు తరలించాలంటే సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఆ రెండు మిల్లులకు చెందిన యాజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు లారీల్లో ధాన్యాన్ని తరలించడం వివాదాస్పదమైంది. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి మిల్లు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్ఓ శ్రీనాథ్ వెల్లడించారు.

## ప్రమాదవశాత్తు కాల్వలో పడి వ్యక్తి మృతి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని గుంపుల గ్రామస్తులైన దాసరి మురళి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాల్వవలో పడి మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసరి మురళి సాయంత్రం ఐదు గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లి సైకిల్ పై వస్తుండగా ప్రమాదవశాత్తు పొలాల పక్కన ఉన్న నీటి కాలువలో పడి మృతి చెందినట్టు తన భార్య దాసరి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు

# నేరాలు-దారుణాలు

## సౌదీ అరేబియా లో కంపెనీ యజమాని కొట్టిన దెబ్బలకు యువకుడి మృతి

❖న్యాయం చేయాలంటూ యువకుడి కుటుంబ సభ్యుల ఆవేదన

❖మోసం చేసిన ఏజెంట్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ఉన్న ఊరిలో ఉపాధి కరువై విదేశాలకు వెళ్తే ఎక్కువ డబ్బులు సంపాదించి, గౌరవంగా ప్రశాంతంగా బతకొచ్చనే ఆశతో వెళ్లిన ఓ యువకుడి జీవితం అడియాసే అయి, అర్థాంతరంగా తనువు చాలించిన హృదయ విదారక సంఘటన జిల్లాలో జరిగిందివేములవాడ రూరల్ మండలం నూకలమర్రికి గ్రామానికి చెందిన పెదవేణి రాజు డిగ్రీ చదువు కుంటూ గ్రామంలో డ్రైవర్ గా పని చేస్తున్న క్రమంలో, సౌదీ అరేబియా దేశానికి వెళ్లడానికి కామారెడ్డికి చెందిన ఓ ఏజెంట్ ను రాజు సంప్రదించాడు. సౌదీలో డ్రైవింగ్ పని చేయాలంటే వీసాకు రూ.లక్ష చెల్లించాలని ఏజెంట్ చెప్పడంతో అతడికి డబ్బు ఇవ్వగా, ముంబై చెందిన మరో ఏజెంట్ ద్వారా సౌదీ కి వెళ్లడానికి వీసా వచ్చింది. అప్పుచేసి పది రోజుల క్రితం సౌదీకి వెళ్లిన తెల్లారి నుండి రాజుతో అక్కడ గొర్రెలు మేపడం, ఎడారిలో కూలి పనులు చేయించడం తో అవాక్కయ్యాడు. తాను డ్రైవింగ్ పనికోసం వచ్చానని అక్కడి యజమానిని రాజు ప్రశ్నించడంతో యజమాని కోపంతో రాజు పై దాడి చేసి కొట్టారు. ఈ విషయం తల్లిదండ్రులకు తెలపడంతో ఏజెంట్ వద్దకు వెళ్లి ప్రశ్నించారు. తమ కుమారుడిని ఇంటికి రప్పించాలని కోరడంతో అతడు తిరిగి ఇండియాకు రావాలంటే మరో లక్ష ఇరువై వేలు ఇవ్వాలని ఏజెంట్ అనడంతో, మళ్ళీ అప్పు చేసి అడిగిన డబ్బులు చెల్లించడంతో, ఎట్టకేలకు సౌదీ అరేబియా నుండి హైదరాబాద్ చేరుకున్న రాజు అక్కడి యజమాని కొట్టిన దెబ్బలకు అనారోగ్యం పాలవడంతో, తాండూరులో బంధువుల ఇంటికి వెళ్లాడు. కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో అక్కడ ఆసుపత్రికి వెళ్లగా పరీక్షి ంచిన వైద్యులు హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్ లో ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆరోగ్య పరిస్థితి విషమించడంతో రాజు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకోవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఏజెంట్ మోసాలకు బలైన ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ఒక్కరికి తీవ్ర గాయాలు



మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు బైకును ఢీకొన్న సంఘటనలో కొత్తకొండ అనిల్ అనే యువ కుడికి తీవ్ర గాయాలైన్నట్లు శుక్రవారం స్థానికులు తెలి పారు. ఎలిగేడు మండలం ముప్పరితోట గ్రామానికి చెందిన కొత్తకొండ అనిల్ తన మేనమామ అయిన మానకొండూరుకు చెందిన పున్నం రాజు ఇంటి వద్దకు వచ్చాడు. మేనమామ బైక్ తీసుకొని మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుండి వరంగల్ వెళుతున్న ఆర్టీసీ బస్ డ్రైవర్ అతివేగం గా వెళ్లి బైకు ఢీకొనడంతో అనిల్ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సమాచారం మేరకు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఫామ్ హౌస్ పాలన వద్దని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు గెలిపించుకున్నారు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఫాంహౌస్ నుండి దుర్మార్గపు ప్రజా కంటక పరిపాలన సాగించిన కెసిఆర్ ను గద్దె దించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఉచిత పథకాలను చూసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని టిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చె సిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం లో పాలకులను ప్రజలే నిర్ణయిస్తారని ఆ విధంగా గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజా కంటక పరిపాలన చేశాడని, ప్రజలు గత శాసనసభ ఎన్నికల్లో దుర్మార్గపు పాలన సాగిస్తున్న కేసీఆర్ ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రజలను మత్తుమందు చల్లుతే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని మాజీ ఐపీఎస్ అధికారి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనడం ప్రజలను అవమానించడమేనని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఒక రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం భారతదేశ చరిత్రలోనే ఇప్పటికి జరగలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏ ఒక్క రైతుకు కూడా లక్ష రూపాయలు ఏకకాలంలో మాఫీ చేయలేదని ఈ విషయం ప్రవీణ్ కుమార్ కు తెలియద అని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ మూడు ఎకరాలు కాదు కదా మూడు సెంట్ల భూమి కూడా ఇవ్వలేదని అలాగే దళిత బంధు పథకం పేరు చెప్పి ఓట్లు దండుకొని దళితుల్ని మోసం చేశాడని, ఈ విషయం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తెలియదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్ష కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రతిపాదించిన రాహుల్ గాంధీకి అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే కు నిన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అనంతరం ఎన్నికల నిర్వహిస్తామని మంత్రివర్గం తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## గల్ఫ్ సంక్షేమంపై ప్రశాంత్ రెడ్డి పచ్చి అబద్దాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలనుముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నెరవేర్చడం లేదని, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 165 మంది గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించిందని, ఇందులో 55 మంది నిజామాబాద్ జిల్లా వారున్నారన్నారు. 18 మంది బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన వారున్నారని ఆయన వివరించారు. ప్రశాంత్ రెడ్డి జిల్లాలో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయినవా? లేదా? వాస్తవాలు తెలుసుకోవాలని సింగిరెడ్డి నరేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృశ్యా సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని, వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని, టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరమని, మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించా మన్నారు. పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రతపై సఖి టీం వారిచే అవగాహన సదస్సు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులకు సఖి టీం వారిచే ఆడపిల్లల భద్రత విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి టీం సిఏ కట్కూరి లావణ్య, బృందం హైస్కూలు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వ హిస్తూ, ఫోక్సో చట్టం యొక్క విశిష్టతను ఫోక్సో చట్టం వలన చెడు మార్గంలో పయనించేవారు జైలుకు వెళ్తారన్నారు. మైనర్, మేజర్ వయస్సు యొక్క తేడాలను వివరించారు. ఆడపిల్లలకు భద్రతాపరమైన ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా 181 సఖి టీం టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి విషయాలను చెప్పి సహాయం తీసుకోవచ్చాన్నారు. సమాజంలో నేడు యువత చెడు మార్గంలో ప్రయాణిస్తుందణి, సాధ్యమైనంత వరకు అన వసరమైన విషయాలలో జోక్యం చేసుకోకుండా చదువుపైనే దృష్టి కేంద్రీ కరించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ప్రబంధకారినీ, సమితి సభ్యులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు..

## పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి...



**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద, మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధిచిన రూ.19 లక్షల 46 వేల 5వందల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లిలో వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్ర ,సహాయ ఎన్జీవో ,చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ వాళ్ళ బహుమతులు ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర , సహాయ ఎన్జీవో, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ మేడం మానస మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాల లోపు పిల్లలు ఏమైనా ఇబ్బందులకు గురైతే మరియు డ్రాప్ ఔట్ అయితే 1098 నెంబరును సంప్రదించి వారి సమస్యను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై. రమేష్ బాబు, ఉపన్యాసకులు అనీష్ ,రాజు ,సాయికృష్ణ రాంబాబు, నాగేశ్వరిలు ప్రాజెక్ట్ సభ్యులు శ్యామల, లత, రాజేశం, విద్యార్థులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలల్లో బిసిలకు రిజర్వేషన్ల సంబురాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్నప్రభుత్వక్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, మర్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. టపాసులు కాల్చి మిఠాయలు పంపిణీ చేసి, సామాజిక న్యాయం కోసం బిసి రిజర్వేషన్లు అంశానికి ముందడుగన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఉర్దూ మీడియం కాంపౌండ్, వాల్ వాష్ రూమ్ కొరకు వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** కోరుట్ల పట్టణం లోని హాజీపూర్ 2వార్డ్ లో ఉన్న ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో వాష్ రూమ్ లో, కాంపౌండ్ వాల్, సమస్యలను ఎదుర్కొంటున్నారని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో 79 మంది చదువుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ వాసిద్, డైరెక్టర్ అబ్దుల్ ముస్బిత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధన ప్రకారం నెంబర్ ప్లేట్ ఉండాలి

◆స్టిక్కర్లు వేయడం తప్పులు రాయడం చేయవద్దు

◆ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తాం

◆జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





నిబంధన ప్రకారం నెంబర్ ప్లేట్ లేని వాహనాలను చీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 316 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిబందనలకు విరుద్దంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించలని కోరారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షనర్ల హక్కు

-టీపీసీప రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు చెల్లించాల్సి న ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వం నుంచి పొం దడం వారి హక్కని తమ అసోసియేషన్ సభ్యుల తరపున వేసిన కేసులో హైకోర్టు తీర్పుని చ్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉచి తాలపై ఆలోచిం చాల్సి న తరుణం ఆసన్నమైందని,ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యో గల్లో,పెన్షనర్లలో అసంతృప్తి పెరిగే ఆస్కారం వుంటుందని ,ఆ రిటైర్మెంట్ ఉద్యోగులకు రెండునెలల్లోగా ప్రయోజనాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథమ్,ఉపాధ్యక్షులుఎం.డి.యాకూబ్, వెల్ముల ప్రకాష్ రావ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, ఉప్పుగళ్ల మురళీధర్,బొబ్బటి కరుణ,విజయలక్ష్మి ్మ,తదితరులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు కోసం దరఖాస్తులకు ఆహ్వానం

-తెలంగాణ కోఆర్డినేటర్ డా. కాయిత శంకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ నుండి 2025 సంవత్సరంకు గాను అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును అందిస్తున్నామని, ఈ సందర్భంగా తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు టొలాసా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న వారు జూలై 30వ తేదీ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఆగస్టు 17న మహారాష్ట్రలోని షోలాపూర్ యూనివర్సిటీ అధికారుల చేత అవార్డు ప్రదానం చేస్తారని శంకర్ వివరించారు. దరఖాస్తులు 9491322556 వాట్సాప్ నెంబర్ కు పంపించాలని ఆయన సూచించారు.

## కోల్వాయి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఆషాడ మాసం గోరింటాకు ఉత్సవాలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆషాడ మాసం గోరింటాకు ఉత్స వలు ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యరాజ్ తెలిపారు. ఆషాడ మాసం గోరింటాకు ప్రాముఖ్యతను గోరింటాకు ద్వారా పొందే ఆరోగ్య ప్రయోజనాలు గురించి విద్యార్థులకు వివరించి తెలియజేశారు. కాకములో భాగంగా విద్యార్థుల విద్యార్థుల సంస్కృత కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు కొలిచాల సత్యరాజ్ మరియు సీనియర్ ఉపాధ్యాయులు సంగనభట్ల సునీల్ కుమార్, గంప కిరణ్, బోయినపెల్లి చంద్ర శేఖర్ మరియు వోడనాల రాజశేఖర్ గార్లు మహిళా ఉపాధ్యాయులకు,విద్యార్థిని లకు గోరింటాకు ఉత్స వానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయురల్లు అనురాధ , మోనికా, మరియు విద్యార్థినిలు అత్యంత ఉత్సా హం గా పాల్గొన్నారు.

## పొలాస ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస లలితామాత ఆలయంలో శుక్రవారం రోజున పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆలయ ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శిం చుకున్నారు



# జగిత్యాల వార్త



## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సి పల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యన్ సంగీత రాణి డి సుజాత జి శ్రీలత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ జనాభా విస్ఫోటనం వలన కలిగే లాభనష్టాలు దుష్పరిణామాలు ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం సామాజిక అసమానతలు ఎలా పెంపొందించబడతాయో ఫలితంగా దేశ అభివృద్ధి ఎలా కుంటుపడుతుందో వివరించారు. భావిభారత పౌరులుగా జనాభా విస్ఫోట నాన్ని నియంత్రించే బాధ్యత విద్యార్థులదే అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చిన కళాశాల మొదటి సంవత్స రం బీకాం విద్యార్థిని అధిక ఆనంను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సి పల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అధ్యాపకులు అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్ చంద్రయ్య, హెల్త్ క్లబ్ కో-ఆర్డినేటర్ జి నీరజ, జమున, మల్లికార్జున్, జ్యోత్స్న కళాశాల విద్యా ర్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ జగిత్యాల గారి సూచనలతో శుక్రవారం రోజున పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేష్.... నెంబర్ ప్లేట్ బండి పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సి లింగ్ నిర్వహించారు.ఇకపైన జగిత్యాలలో వాహన దారులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని పేర్కొనడం జరిగింది

## బీర్పూర్ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన భీమేష్

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నూతన ఎంపీడీవో గా కొప్పెల భీమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంపీ డీవోగా పనిచేసిన లచ్చాలు సిరిసిల్లకు ట్రాన్స్ఫర్ అయి తరలివెల్లగా అతని స్థానంలో భీమేష్ బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ మండ లంలో పంచాయతీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామాల అభివృద్ధికి పరిశుద్ధానికి నిరంతరం పాటు పడతానని తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఓర్వలేకే బిఆర్ఎస్ పెద్దల విమర్శలు

**కొమిరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ పెద్దలు చౌకబారు విమర్శలు చేయడాన్ని శుక్రవారం టి పి సి సి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఖండించారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేసి అప్పు ల కుప్పగా మార్చిన మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన హైదరాబాదు నుండి మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పెద్దల తీరుపై మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలుగా అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ము లేక, బయటి వేదికలపై లేని పోనీ సవాళ్లు చేయడం వారి చేతగానితనాన్ని బహిర్గతం చేస్తోందని ధ్వజమెత్తారు. ఆర్థిక సంక్షోభంతో దివాలా తీసిన రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెకించడానికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, మరోవైపు మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లు, రైతుల పక్షపాతిగా, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై బీ ఆర్ఎస్ పెద్దలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాలేశ్వరం, కార్ రేస్, ఢిల్లీ లిక్కర్ కుంభకోణాల్లో నిండా మునిగిన బీఆర్ఎస్ పెద్దలను తెలంగాణ ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎద్దేవా చేశారు



## మానవత్వాన్ని చాటుకున్న పోలీస్

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎబి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎను గందుల ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మెట్‌పల్లి పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యక్రమంలో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఉత్కం మారుతి గౌడ్ కు సమాచారం తెలుపగ మారుతి గౌడ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. మారుతి గౌడ్ వారం క్రితమే తనది ఎబి పాజిటివ్ రక్తం అని ఎవరికైనా అవసరం ఉంటే ఫోన్ చెయ్యమని చెప్పారు. శుక్రవారం రక్తం అత్యవసరం అని ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమాయంతో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన మారుతి గాడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మెట్పల్లి సి ఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## ఎంపీ అరవింద్ విమర్శించే స్థాయి ఎమ్మెల్యే సంజయ్‌కి లేదు

**-బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



ఎంపీ అరవింద్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే సంజయ్ లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు పేర్కొన్నారు మల్లపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను అదే విదంగా కేంద్ర ప్రభుత్వన్నీ విమర్శించడాన్నీ బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయ్యా ఎమ్మెల్యే కోరుట్ల నియోజకవర్గంలో గత 18 నెలలు ఎమ్మెల్యేగా ప్రతినిత్యం వహిస్తున్నరు ఏం చేశారో చెప్పాలి ఈ ప్రాంతంలో కనీస ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు శిథిల వ్యవస్థలో ఉంటే అభివృద్ధి చేయలేని స్థితిలో మీరున్నారు. రైతులకు షుగర్ ఫ్యాక్టరీ విషయంలో మీ సమాధానం చెప్పాలి. ఎంపీ అరవింద్ చేసిన అభివృద్ధి ఈ పార్లమెంటు ప్రజలకు తెలుసు ప్రతి గ్రామంలో ఎంపీ నిధుల నుండి సి సి రోడ్లు,కుల సంఘ భవనాలు,హైమాస్ లైట్లు,నవోదయ పాఠశాలలు,పసుపు బోర్డు రైల్వే అభివృద్ధి తన ట్రస్ట్ ద్వారా వందల మంది పేద పసిపిల్లలకు ఉచిత వైద్యం అందించి ప్రాణాలు కాపాడారని ఈ సందర్బంగా తెలిపారు. ఇకనైనా చౌక భారు మాటలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గసభ్యులు ధోనికెల నవీన్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్, మల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోరుట్ల ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్,ఎర్ర రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## పాతదాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా గోరింటాకు మహోత్సవం



మల్లాపూర్-ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాద్యాయులు, విద్యార్థినిలు చేతులకు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రతీ ఏటా ఈ సంప్రదాయాన్ని మహిళలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు భవాని అనురాధ, అరుణ్, జెమ్లానాయక్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



వెంకట్రావుపేట పరిధిలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు మాజీ సర్పంచ్ టిపిసిసి నాయకులు కొమ్మిరెడ్డి లింగారెడ్డి శుక్రవారం భూమి పూజ చేసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దశలవారీగా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల నగదును అందజేస్తుందని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి ప్రేమలత కాంగ్రెస్ నాయకులు పాషా కురేసిఏషాల రాజశేఖర్ రెడ్డి కడెం హైమ తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి రూ.40 లక్షల నిధుల మంజూరు

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ పాటశాల నూతన భవన నిర్మాణానికి రాజ్యసభ ఎంపీ దామోదర రావు నిధుల నుండి రూ.40 లక్షలు మంజూరు అయినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని అతి పురాతన ప్రభుత్వ పాఠశాల శిథిల వ్యవస్థలో ఉందని,రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు కు వివరించగా.. ఎంపీ స్పందించి,రూ 40 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.అలాగే అసెంబ్లీలో మంత్రులకు శితిలావస్థలో ఉన్న పాఠశాల గూర్చి ఎన్ని సార్లు కలిసి వివరించినా వారు స్పందించకపోవడంతో.. బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ ద్వారా ఆ యొక్క పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని ఎమ్మెల్యే అన్నారు.తొందరలోనే ఈ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేసి,పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## పరిశుభ్రత తో సీజనల్ వ్యాధులు దూరం

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు అరికట్టవచని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఫ్రైడే డ్రై డే సందర్భంగా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పట్టణంలో వార్డులలో ఉన్నటువంటి వర్షపు నీరు,మురికి నీరు ఆగి ఉన్న గుంతలలో ఆయిల్ బాల్స్,స్ప్రే చేయడాన్ని మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. పట్టణంలోని పలు వార్డులలో మురికి నీరు నిల్వ ఉన్న గుంతలలో లార్వా వ్యాప్తి చెందకుండా,దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందన్నారు.అలాగే వార్డులలో స్ప్రే కూడా చేయడం జరుగుతుందని,ప్రజలు పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని,ఇంటి లోపల కుండీలలో కూలర్లలో డ్రమ్ములలో నీరు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని సూచించారు.నీరును మార్చకుంటే లార్వా తయారై దోమలు వ్యాప్తి చెంది,అనారోగ్యాల పాలవుతామని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు.వార్డులలో చెత్త వేసిన చోట లిఫ్ట్ చేయించి అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందని తెలిపినారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, నర్సయ్య,అశోక్,తదితరులుపాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పెంపుపై రూరల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షుడు వకుళభరణం శ్రీనివాస్ అన్నారు. బీసీలకు ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం పట్ల వేములవాడ పట్టణంలోని రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో బిసి రిజర్వేషన్ ను పెంచేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రులు చెప్పడం సంతోషకరమని, గతంలో ఏ ప్రభుత్వాలు చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందని, బీసీలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోమాల ప్రవీణ్, మోహన్ రెడ్డి, అంజయ్య తదితరులు ఉన్నారు...

# సిరిసిల్ల వార్త

## ప్రభుత్వం శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

మండలంలో శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి,,,వీర్నపల్లి ప్రభాత వార్త:రాజన్న సిరిసిల్ల జిల్లా మారుమూల వీర్నపల్లి మండలంలో ప్రజల మరీముక్యంగా విద్యార్థుల అవసరల కోసం శాశ్వత ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలిని శుక్రవారం రోజు పత్రిక విలేకరుల సమావేశంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అన్నారు వివరాల్లోకి వెళితే వీర్నపల్లి మండలంలో శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయలని ప్రస్తుత కాలంలో ప్రభుత్వా, ప్రైవేట్ అన్నిరకాల అవసరాలకు ఆధార్ కార్డు కీలకం అవుతున్న తరుణంలో మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడం విడ్డూరం అని అన్నారు మారుమూల అటవి గ్రామాల్లోని ప్రజలు తీవ్ర వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని, ఆధార్ కార్డులలో ఎన్నోరకాల సవరణలు,అప్డేట్స్, బయోమెట్రిక్స్ అప్డేట్ లాంటి వివిధ పనులు ఉండటం మూలంగా జిల్లా కేంద్రంలో మాత్రమే ఆధార్



సెంటర్ ఉండటంతో ఇబ్బందులు తలెత్తున్నాయని అన్నారు మరి ముఖ్యంగా సరైన సమయంలో రవాణా సౌకర్యం లేక మారుమూల గ్రామాల్లో ఇబ్బందులు పడుతూ ఆధార్ సెంటర్ కి వెళ్ళే సమయానికి సమయం సరిపోక జాప్యం జరుగుతుందని అన్నారు కావున ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే మండల ప్రజలకు విద్యార్థుల సౌకర్యార్థం అందుబాటులో ఆధార్ సేవలు అందించాలని ప్రభుత్వన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య,గజ్జెల అశోక్,గజ్జెల భూమరాజు, మల్యాల నవకాంత్, గజ్జెల దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## పారదర్శకంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

ముస్తాబాద్, ప్రభాతవార్త



పారదర్శకంగా లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండల కేంద్రం మాతృశ్రీ గార్డెన్స్ లో ముస్తాబాద్ , గూడెం, కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల లాటరీ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 94 ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రొసీడింగ్స్ అందిస్తామని, ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల వద్ద రోడ్డు, ప్లంబింగ్ పనులు నిర్మించాల్సి ఉందని వీటి నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు కలెక్టరేట్ నిధుల నుంచి మంజూరు చేసి నెల రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పనకు ఇసుక, మొరం (మట్టి) సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# జనాభా నియంత్రణ తో సహజ వనరుల సంరక్షణ

పత్రాలుముస్తాబాద్, ప్రభాతవార్త



జనాభా నియంత్రణ తో సహజ వనరుల సంరక్షణ సాధ్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభా నియంత్రణకు యూఎన్ డీపీ ఆద్వర్యంలో 1989లో పలు కార్యక్రమాలకు నాంది పలికారని గుర్తు చేశారు. టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) 2.1 కంటే తక్కువ ఉండాలని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో (టీఎఫ్ఆర్)1.6 శాతం ఉందని వివరించారు. జనాభా నియంత్రణతో సహజ వనరుల పై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వనరుల సంరక్షణ తో భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అవగాహన శిబిరాలు నిర్వహించి,కుటుంబ నియంత్రణ తో లాభాలు, లైంగిక విద్య, మహిళలు, విద్యార్థులకు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత, వ్యాధుల పై వివరించాలని తెలిపారు.అర్హులైన పురుషులు, మహిళలకు సిరిసిల్ల, వేములవాడ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారని వెల్లడించారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పెంచలయ్య, వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్న జంటలు, ఒకరే సంతానం ఉన్న దంపతులను అభినందించారు. అనంతరం ర్యాలీ ని కలెక్టర్ ప్రారంభించారు. పిహెచ్సీ లో తనిఖీ చేసి అన్ని వార్డుల్లో తిరిగి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్య సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో కనిపించని టాటా ఏసీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:పంచాయతీ సిబ్బంది నిరక్ష ్యంల్ల ప్రజలకు శాపములా పరిణమించింది. పారిశుద్ధ్య పరిరక్షణకై లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వాహనాలు పంచాయతీ అధికారుల నిరక్ష్యాన్లికి గురవుతున్నాయి. గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ నందు చెత్త తీసుకెళ్లడానికి కొనుగోలు చేసిన రెండు టాటా ఏసీలు గత కొంతకాలంగా కనిపించడం లేదు. గ్రామంలో పారిశుద్ధ్య ట్రాక్టర్లు వెళ్లలేకుండా ఉండి ఏ చిన్న గల్లీలోకి వెళ్లి చెత్తను తీసుకెళ్లే లక్ష ్యంగా కొనుగోలు చేసిన టాటా ఏసీలు అధికారుల నిరక్ష ్యంల్ల మూలంగా షెడ్లలో ములుగుతున్నాయి. టాటా ఏసీలకు సంబంధించి క్లచ్ ప్లేట్స్, ఐసీలు, సైడ్ అద్దాల రిపేర్ పేరిట మరమ్మతు చేయడానికి షెడ్డు కు తరలించి నెలలు కలుస్తున్న పంచాయతీ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. స్థానిక పంచాయతీ నందు చెత్తను తీసుకెళ్లడానికి రెండు ట్రాక్టర్లు పనిచేస్తుండగా, ట్రాక్టర్ వెళ్లలేకుండా ఉన్న ప్రాంతంలో పారిశుద్ధం తీసుకెళ్లడానికి పారిశుద్ధ్య సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందని కాలనీవాసులు వాపోతున్నారు. గ్రామంలోని ఇంటి పరిమిషన్లు తదితర వాటి పేరిట దండుకోవడంపై పంచాయతీ సిబ్బందికి ఉన్న ఆసక్తి గ్రామంలోని నిత్యవసరాలకు సంబంధించిన వాటిపై లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామంలోని పారిశుద్ధ్య అవసరాల దృష్ట్యా టాటా ఏసీలను వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులు చర్యలు

## కేడీసీసీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కేడీసీసీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎం శ్రీనివాస్ రెడ్డి బ్యాంకు సేవల గూర్చి విద్యార్థులకు వివరించారు. ప్రజల యొక్క పొదుపులు ప్రభుత్వాలకు పెట్టుబడులుగా మారుతాయని విద్యార్థులకు వివరించారు. రాత పుస్తకాలు అందించినందుకు పాఠశాల తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు, బ్యాంకు సీఈవో సందుపట్ల రాజు ,ఫీల్డ్ ఆఫీసర్ దుర్గములతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయమ4ంత్రి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో కేంద్ర హోం శాఖ సాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారని కొనియాడారు.అదేవిధంగా ప్రత్యక్ష రాజకీయాలలో కార్పొరేటర్ స్థాయి నుండి దేశ హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగారని పేర్కొన్నారు. బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మోడీ బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు.ఈ మోడీ బహుమతి కార్యక్రమంలో మొదటగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు విద్యార్థులకు మోడీ బహుమతిగా కిట్ బ్యాగ్ అందజేసే కార్యక్రమాన్ని చేపడతారని అన్నారు. సురేష్ , సుధగోని శ్రీకాంత్,ఓరెమ్ భార్గవ్,బుట్టి మోహన్, దుర్మట్ల ప్రశాంత్,గొర్రె అఖిల్, దూది సుధీర్,మంత్రి అరుణ్, అంతగిరి అనిల్, బూత్ కార్యదర్శిలు జంగిటి బాబు, గజ్జల రమేష్ క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్,గైని శ్రీనివాస్,చిట్యాల శ్రీనివాస్, కొడుముంజ జ్యోతి,గీత , స్వప్న,బోయిని నాగరాజు పాల్గొన్నారు.

# మృతురాలు అంగన్వాడీ టీచర్ కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సాయం

వీర్నపల్లి ప్రభాత వార్త:

మద్దిమల్ల తండా అంగన్వాడీ టీచర్ మృతురాలి దహనం సంస్కారాల కొరకు వారి కుటుంబానికి 20,000 రూపాయల ప్రభుత్వ ఆర్థిక సయంమండలంలోని మద్దిమల్ల గ్రామనికి చెందిన అంగన్వాడీ టీచర్ మాజోజు స్వరూప గత నాలుగు రోజులుగా మృత్యువుతో పోరాడి శుక్రవారం మృతిచెందడంతో వారి దహన సంస్కారాల కోసం ప్రభుత్వం అత్యవసర ఖర్చుల కొరకు రూ.20,000/ చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి చొరవతో మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోమాజీ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు !! కాంగ్రెస్ నాయకురాలు కల్లూరి చందన,వీర్నపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్జిల్లా ఐ సి డి ఎస్ అధికారులు,జిల్లా కార్యవర్గ అధ్యక్షురాలు ఎదురుగట్ల మమఎ ఐ టి యు సి యూనియన్ నాయకుడు కడారి రాములు,సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కోడం రమణ,ఎల్లారెడ్డి,విమల,టీచర్లు శాంత, సరోజన,మంజుల, అన్నపూర్ణ,వనజ, శోభ,మాలోజు స్వరూప ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఈ సందర్భంగా అన్నారు



# పర్యావరణాన్ని పరిరక్షణకై విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలి

**◗ఆకుపచ్చని పెద్దపల్లి కోసం మనమందరం కలిసి అడుగెద్దాం**

**◗ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పర్యావరణాన్ని పరిరక్షణకై విరివిగా మొక్కలు నాటాలని, అంతేగాకుండా అవి చెట్లుగా పెరిగేంత వరకు వాటి సంరక్షణ బాధ్యత స్వీకరించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని, అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను అధికంగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, దానికి అనుగుణంగా పెద్దపల్లిలోని ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టే మన ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటి పెంచాలని, అందమైన, ఆరోగ్యకరమైన ప్రకృతిని మన భావి తరాలకు అందించాలని అన్నారు. వన మహోత్సవం ఒక ఉద్యమంలా జరగాలని, ఆకుపచ్చని పెద్దపల్లి కోసం మనమందరం కలిసి అడుగెద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, డిఎఫ్ఓ శివయ్య, ఆర్టీఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, తహశీల్దార్ రాజయ్య తదితరులున్నారు.

## పెద్దపట్నం , అగ్నిగుండాల బ్రహ్మోత్సవాలకు పూర్తయిన ఏర్పాట్లు

**-బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఓదెల మల్లన్న ఆలయం**

ఓదెల ప్రభాతవార్త:



జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో 13 జూలై 2025 న పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ పుణ్యహావాచనం మండప స్థాపన శ్రీ వీరభద్రారాధన రాత్రి సమయంలో భద్రకాళి ఆవాహన అగ్రిగుండా ప్రజ్వలన పెద్దపట్నం నిర్వహించబడును 14 జులై 2025 సోమవారం ఉదయత్పూర్వం ఐదు గంటలకు అగ్నిగుండం దాటుట తదనంతరం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి వచ్చే అశేష భక్త జనవాయికి అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు.

## రక్త దానం చేసిన బీజేపీ కార్యకర్తలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముదిమానిక్యం గ్రామంలో గ్రామ శాఖ ఆద్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రోజున రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ పాల్గొని మాట్లాడుతూ దాదాపు ఇరవై మంది యువకులు రక్త దానం చేశారని తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ స్కూల్ లో చదువుకునే పదవ తరగతి విద్యార్థులకు చదువుకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసినందుకు బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మన మండలముకు కూడా వస్తాయని పేద ప్రజలకు ఇంకా సేవ చేయాలని అమ్మవారిని కోరుకుంటున్నామని తెలిపారు. తరువాత కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య, గర్ధస్ సతీష్ బండి ఆదిరెడ్డి, బుధర్థి మహేందర్, కొమిరే రాజయ్య, జుపాక రాకేష్, పైడిపల్లి తిరుపతి, పేసరి హరీష్, పున్నం రాజలింగం, మిడిదొడ్డి ప్రశాంత్ సిద్దెంకి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కరీంనగర్ వావిలాలపల్లి అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ ప్రాంగణంలో నిర్వహింపబడిన వివిధ విభాగాల క్యాప్టెన్స్, వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు నాయకత్వపు లక్షణాల విశిష్టతను తెలిపాలన్నారు. నాయకత్వం లక్షణాలు పెంపొందిం చుకుంటారని చెప్పారు.పాఠశాలలో విద్యార్థులకు నూతనోత్సాహం కలిగించడానికి, వారికిప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి సమాజంలో ఎదురవుతున్నటువంటి సమస్యలను పరిష్కరించే విధానాలను సైతం ప్రత్యక్షంగా విద్యార్థులకు పాఠశాల స్థాయిలో తెలియపరచడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాలలో వేడుకగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 14న అగ్నివీర్ ఎస్ఏసిజిడి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జులై 14న అగ్నివీర్ ఎస్ఏసిజిడి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహణ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అగ్నివీర్ ఎస్ఎస్సి జిడి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో జ్యూలై 14న 18 రకాల మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులకు కళ్ళు, పళ్ళు, చెవి, ముక్కు సంబంధించిన పరీక్షలను ప్రముఖ వైద్య నిపుణులు చేస్తారని, హైట్, వెయిట్ చెస్ట్ లాంటి పరీక్షలను మాజీ సైనికులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు ఏమైనా చిన్నచిన్న మెడికల్ సమస్యలు ఉన్నచో వాటిని అధిగమించి వారు మెడికల్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించడానికి పూర్తి అవకాశం ఉంటుందని, తద్వారా అధిక సంఖ్యలో యువత సైన్యం, పారా మిలీటరీ బలగాలలోకి వెళ్లవచ్చని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని యువత వినియోగించుకొని సైన్యంలో సేవలందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. యువత కోసం నిర్వహించే ఈ వైద్య పరీక్షల నిమిత్తం ఏ అభ్యర్థి నుండి ఎలాంటి డబ్బులు తీసుకోవడం జరగదన్నారు., వివరాలకై 8886304040, 9573688952 నెంబర్లను సంప్రదించ గలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

**-పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమిస్తాం**

**-ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కళాశాల అభివృద్ధితోపాటు పూర్తిస్థాయిలో ధ్యాపకులు నియమిస్తామని ఎమ్మెల్సీ రమణ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జగిత్యాలలో కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ , జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు. కళాశాల పూర్వ విద్యార్థులు కూడా 60 వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు , సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని పిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ తెలిపారు .కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి, ఆడిటోరియం భవన నిర్మాణం, నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు మరియు అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, కోర్సులు మరియు అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు శ్రీనివాస్, రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, శ్రీనివాస్, విద్యార్థులు మరియు ఎన్సిసి క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ తల్లికి వెండి కిరటం బహుకరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ చెరువు సమీపంలోని శ్రీ కట్ట మైసమ్మ తల్లికి పట్టణానికి చెందిన జువెలరీ వ్యాపారీ రంగు కవిత శ్రీనివాస్ వెండి కిరీటాన్ని బహుకరించారు. ఆలయ పూజారి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పాలాభిషేకం చేసి, అమ్మవారికి వెండి కిరీటాన్ని అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాలు, ఉత్సహాలు ఘనంగా జరుగుతున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారని, భక్తులు కోరుకున్న మొక్కులు తీరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గందు రంగయ్య, తాజా మున్సిపల్ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి రామ్మూర్తి, దొడ్డుపల్లి జగదీష్, బొడ్డుపల్లి నవీన్, బొడ్డుపల్లి సంపత్, ముక్కెర రాజేశం, భూత గడ్డ అజయ్, చంద్రగిరి రవి, బొడ్డుపల్లి అశోక్, వెంకటేశం తదితరులున్నారు.

## గాయత్రిలో పేపర్ బ్యాగ్ డే

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యతను గుర్తు చేస్తూ జ్యులె 12 వ తేదీన నిర్వహించే ప్రపంచ పేపర్ బ్యాగ్ డే ను పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన పెంపొందించి, పర్యావరణ హితమైన కాగితపు సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు తమ సృజనాత్మకతను చూపిస్తూ స్వయంగా కాగితపు సంచులు తయారు చేయడమే కాకుండా, పోస్టర్ ప్రదర్శనలు, నినాదాలు, నాటక ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యతని, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగ్‌లను ఉపయోగించడమే మొదటి అడుగు అని అన్నారు. పర్యావరణ హితమైన పేపర్ బ్యాగుల తయారీలో విద్యార్థులు చూపిన సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

పచ్చదనంతోనే పర్యావరణాన్ని పరిరక్షి ంచడం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా మానకొండూర్ మండల కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్(చెరువు కట్ట), మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తనాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్నదని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడకుండా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారానే కాలుష్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ప్రకృతి రక్షణతోనే మానవాళికి మనుగడ అని, వీటి పరిరక్షణ ప్రజల జీవన విధానం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, అటవీశాఖ రేంజర్ బుర్ర లత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి ్మ,ఎంపీవో శ్రీధర్, నవాబ్



తహసీల్దార్ టి.సమ్మయ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రీతి,మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నరేశ్, బండి మల్లేశం, రేమిడి తిరుపతి, కొండ్ర సురేష్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, చలిగంటి సంపత్, కనకం కుమార్, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష అందజేత

చిగురుమామిడి, ప్రభాత వార్త:



తమ తోటి క్లాస్మెంట్ కూన సాయి బాబా అనారోగ్యానికి గురైతే చలించిపోయిన చిన్ననాటి క్లాస్మెంట్స్ అంతా కలిసి వైద్య ఖర్చుల కోసం జమ చేసిన లక్షా ఎనిమిది వేల ఐదు వందల రూపాయలను హైదారాబాద్ లోని హస్పిటల్ లో ఉన్న అతని భార్య కూన రజిత కు శుక్రవారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా బూడిద సదాశివ ,అందె చిన్న స్వామి మాట్లాడుతూ చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామమునకు చెందిన కూన సాయి బాబాకు ఇటీవల బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి తీవ్ర అనారోగ్యంనకు గురై హైదారాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో డాక్టర్లు తక్షణమే ఆపరేషన్ చేయాలని అందుకు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో సాయి బాబా ను ఎలాగైనా బ్రతికించుకోవాలనే ఆకాంక్షతో అప్పులు తెచ్చి ఆపరేషన్ చేయించారు. ఇప్పటికే దాదాపుగా 20 లక్షలు ఖర్చు అయ్యాయని సాయి బాబా అన్న కూన సంపత్, భార్య రజిత తెలిపారు.అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సాయిబాబా కు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో బ్రతుకుదెరువు కోసం కరీంనగర్ వెళ్లి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసుకుంటూ తన భార్యను ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని,తన భార్య కూడా కుట్టు మిషన్ కుడుతూ బ్రతుకుతున్నారని తోటి క్లాస్మెంట్స్ బూడిద సదాశివ,అందె చిన్న స్వామి తెలిపారు.19971998 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న క్లాస్మెంట్స్ సాయి బాబా అనారోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరు కలిసి ఒక లక్షా ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు కలెక్ట్ చేసి ఆర్థిక సహాయాన్ని సాయి బాబా భార్య రజితకు అందజేసి,చికిత్స పొందుతున్న సాయిబాబాను చూసి ఆరోగ్య పరిస్థితి గురించి రజితను అడిగి తెలుసుకొవడం జరిగిందని సదాశివ,స్వామి తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మేకల కుమార్,వోద్దిరాల విజయ్ కుమార్,పులి శ్రీనివాస్,అంతగిరి సాయిలు, సుతారి శ్రీనివాస్,బూడిద బాలు ఉన్నారు.

# మానకొండూరులో..ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన నేతలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ని పల్లె మీది బస్టాండ్ వద్ద శుక్రవారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 54వ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, కంది రాజిరెడ్డి కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో మరింత సేవలు అందించాలని, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు. బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోడీ కానుకగా పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే బండి సంజయ్ కుమార్ మరింత ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



అప్పాని తిరుపతి, జిల్లా నాయకులు రావుల శంకరాచారి, అంబటి తిరుపతి రాజు, దూలం కిరణ్ గౌడ్, మండల నాయకులు సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, శీలం కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, నందగిరి బలరాం, రావుల తిరుపతి, మీస రమణయ్య, మార్కొండ రమేష్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, కొండ్ర సురేష్ కుమార్, పూసాల సాయికుమార్, మడ్డి రాకేష్, తంగళ్ళపల్లి సంపత్, పిన్నింటి రాజేందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, వినోద్, మల్లం అనిల్ కుమార్, చామంతులు నరేందర్, తుడిచర్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దాం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దామని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పనిచేద్దామని తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్ రావు పిలుపునిచ్చారు.. శుక్రవారం అర్బన్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ఆ సంఘ సభ్యత్వాన్ని నిర్వహించి మాట్లాడారు.. ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలు సుశిక్షి తమైన ఉపాధ్యాయులతో చక్కని వసతులతో అందరికీ అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య , సంస్కారం లభిస్తుందన్నారు. విద్యార్థిని అన్ని రంగాల్లో ఆటలు పాటలు మానసిక స్థాయిలో అభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల్లోని జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు ప్రవీణ్ రావ్ రాజేందర్ తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న నూనె అంజయ్య, గాలి రాజా కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్ పూలమాల శాలువా కప్పి ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. అలాగే పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు పురుషోత్తం, రఘురామ శర్మ కు పాఠశాల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేపట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగరీత్యా బదిలీలు సహజమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే న్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ కనక లక్షి ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి ప్రక్కనే గుంతల్లో నిలిచిన మురికి నీళ్లు

### -వెదజల్లుతున్న దుర్వాసన.. పట్టించుకుని అధికారులు..

మానకొండూరు, ప్రభాతవార్త:



మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన పల్లె మీది బస్టాండ్ వద్ద రహదారికి పక్కనే గుంతలు ఏర్పడి, నీళ్లు నిలవడంతో దుర్వా సన వెదజల్లుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధా న రహదారి అయిన పల్లె మీద బస్టాండ్ వద్ద నుండి వంద లాదిమంది మండలం లోని పలు శాఖల కార్యాలయాలకు మండల ప్రజలు పని నిమిత్తం ఈ గుంతల పక్కనుండే రాకపోకలు కొనసాగుతాయి. రహదారి పక్కనే గుంతలు ఉండడంతో గుంతల్లో నీళ్లు నిలిచి దుర్వాసన, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని శుక్రవారం పలు గ్రామాల ప్రజలు, స్థానికులు ఆరోపించారు. ప్రధాన రహదారి అయిన గుంతల పక్కనుండే కళాశాల, పాఠశాలకు విద్యార్థులు వెళ్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పక్కనే ఉన్న గుంతల్లో మట్టి పోసి చదును చేయాలని పలువురు కోరుతున్నారు.

## ర్యాంబో డాగ్‌తో డ్రగ్స్, గంజాయి తనిఖీలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

జిల్లా పోలీస్ శాఖ ఆదేశాలతో చిరుమామిడి మండలంలో ఎస్ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది తో శుక్రవారం రోజున ర్యాంబో డాగ్ తో డ్రగ్స్, గంజాయి కోసం తనిఖీలు చేపట్టారు. మండలం కేంద్రం, చిన్న ముల్క నూర్ గ్రామాల్లోని కిరాణా, పాన్ షాపులు వంటి వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇక మీదట మండలంలోని అనుమానం ఉన్న అన్ని షాపులు చెక్ చేయబడును. డ్రగ్స్, గంజాయి సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ గానీ, 100 డయల్ ద్వారా గానీ చిగురుమామిడి పోలీసులకు తెలియజే యగలరని కోరారు. మండలాన్ని డ్రగ్స్ రహిత మండలం గా జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని, అందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై అన్నారు. ఇప్పటికే మండలం లో కొన్ని గ్రామాల్లో డ్రగ్స్ కదలికలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగమే ఈ ర్యాంబో డాగ్ స్క్వాడ్ తనిఖీలు అని అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# రాష్ట్ర క్యాబినేట్ బిసి రిజర్వేషన్ అమలు చరిత్రలో నిలుస్తుంది

### నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** బిసి సామాజిక న్యాయానికి ఆది నుంచి పోరాడి 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు అయ్యేలా క్యాబినేట్‌లో బిసి శాఖ మంత్రిగా ముఖ్య పాత్ర వహించిన బలహీన వర్గాల బలమైన నాయకుడిగా రాష్ట్ర బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు చరిత్రలో నిలుస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మటి వెంకన్న అన్నారు. శుక్రవారం రాష్ట్ర క్యాబినేట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలుపై వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ, ఇచ్చిన మాట బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని చెప్పి నేడు ఆ మాట నిలబెట్టుకుని చరిత్రలో ప్రజాపాలనలో కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యాయాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా, రాష్ట్ర బలహీన వర్గాల మంత్రిగా సామాజిక న్యాయం సూత్రాలను పాటిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల పోరాటాన్ని, కోరికలను నెరవేర్చారన్నారు. ఆయనకు తెలంగాణ బలహీన వర్గాల ప్రజలు ఎల్లప్పుడు ఋణపడి ఉంటారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

### మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపాలటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు, ప్రజలకు సూచించారు. శుక్రవారం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఆర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, టైర్ల మధ్యలో, కొబ్బరిబొండాలలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉన్న చోట నీరు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయమై ఆర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, తడిచెత్త, పొడిచెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మహేష్, సదానందం, సిఎల్‌ఆర్పిలు మంజుల, సానిటరీ జవాన్లు, ఆర్పిలలతో పాటు పారిశుద్య కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, పొనగంటి రవిలు మాట్లాడుతూ బండి సంజయ్‌కుమార్ భగవంతుడి, ప్రజల ఆశీస్సులతో నిండ నూరేళ్లు చల్లగా జీవించాలని, రాజకీయంగా ఆయన సేవలు దేశ ప్రజలతో పాటు తెలంగాణ కరీంనగర్ జిల్లా ప్రజలకు అందాలని ఆశభావం వ్యక్తం చేసారు. రాజకీయాలలో మరిన్ని పదవులు పొంది, అంచెలంచెలుగా మరింత ఎదగాలని రాజు, రవిలు అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి పండ్లు పంపిణీ చేసారు. స్థానిక అభయాంజనేయ (బాల ఆంజనేయ స్వామి) ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉడ్గుల మహేందర్ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కంకణాల రమారెడ్డి, ఠాకూర్ రాజేష్, పల్లపు రవి, కైలసకోటి గణేష్, మోతే స్వామి, స్వరూప, తూడి రవిచందర్‌రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజులతో పాటు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వీణవంకలో జన్మదిన సంబరాలు..

కంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ 54వ జన్మదిన వేడుకలు శుక్రవారం బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. టపాసులు పేల్చారు. మండల బిజెపి అధ్యక్షులు జిల్లా కార్యదర్శి నర్సింహరాజు మాట్లాడుతూ బండి సంజయ్ భారతగడ్డపై పుట్టిన సబ్బండ వర్గాల హిందూ బిడ్డల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పోరేటర్ స్థాయి నుండి రెండు సార్లు ఎంపిగా గెలుపొంది కేంద్ర హోం సహాయ మంత్రిగా సేవలందిస్తున్నారని, ఆయన మరిన్ని పదువులు అదిరోహించి, ఉన్నత శిఖరాలకు ఎదుగాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేసారు. బండి సంజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నేతలు జున్నుతుల లింగారెడ్డి, గొట్టెముక్కుల సంపత్‌రావు, చిలువేరు గణపతి, ఉడుత కుమార్, దాసరపు రాజు, వెంకటేష్, ఓదెలు, అరవింద్, దామోదర్, అశోక్‌లతో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### కమలాపూర్‌లో.. బండి జన్మదిన వేడకలు..

కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమలాపూర్‌లోని ఈటల రాజేందర్ నివాసంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కేకులు కట్ చేసి మిఠాయి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బండి సంజయ్‌కుమార్ నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి, మరిన్ని రాజకీయ ఉన్నత పదవులు పొంది దేశ ప్రజలకు సేవలందిచాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆ తదుపరి కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టె పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకలు కట్కూరి అశోక్‌రెడ్డి, చెలిక శ్రీనివాస్, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్‌బాబు, బండి కోటేశ్వర్‌లతో పాటు పలువురు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






### హుజురాబాద్‌లో.. కేంద్ర మంత్రి సంజయ్ జన్మదిన వేడుకలు..

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ 54వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేకు కట్ చేసి అందరికి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి అంచెలంచెలుగా కష్టపడి కేంద్ర సహాయమంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ నిండ నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని, రాజకీయ మరిన్ని పదువులు అదిరోహించాలని రాజు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, సుమన్, యాల్ల సంజీవ్‌రెడ్డి, పోతుల సంజీవ్, కొలిపాక వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు తాళ్లపల్లి దేవేంద్ర, సరితతో పాటు పలువురు సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# రత్నంను ఘనంగా సన్మానించిన మున్సిపల్ కమీషనర్..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



గత 35సంవత్సరాల పాటు ఉత్తమ ఉపాధ్యాయుడిగా పిజి హెచ్‌ఎంగా విద్యారంగంలో విశేష సేవలు అందించిన హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన వేల్పుల రత్నం గెజిటెడ్ రిటైర్డ్ హెడ్ మాస్టర్, సామాజిక ఉద్యమాల నేత వేల్పుల రత్నం శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య, మేనేజర్ భూపాల్‌రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. బడుగు, బలహీన వర్గాల నిమ్మజాతి ప్రజల కోసం అనేక సామాజిక ఉద్యమాలను తనవంతుగా గత 40 సంవత్సరాలుగా నడుపుతూ, ప్రజలకు చేదోడు.. వాదోడుగా ఉన్న వేల్పుల రత్నంను ఇటీవల హైద్రాబాద్ నగరంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా రత్నం లైఫ్ అచివ్‌మెంట్ అవార్డు తీసుకున్నందుకు రత్నంను పలువురు ఇప్పటికే ఘనంగా సన్మానించారు. రత్నం లైఫ్ టైం అచివ్‌మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా చెల్పూర్ గ్రామస్తులు హుజురాబాద్ మండల మాజీ ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్ గౌడ్, సామాజిక కార్యకర్త వేల్పుల ప్రభాకర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొలంగూరి మొగిలియ్యలతో పాటు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల రజిత, తిప్పారపు రాజయ్య, శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్



**కోరుట్ల, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ నిబందనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం, కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయన్నారు. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారు. వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా పరిధిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలన్నారు. లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా నిబందనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సామాన్య కార్యకర్త సైతం కేంద్ర మంత్రి స్థాయికి చేరడం బిజెపి పార్టీలోనే సాధ్యం

### ◉ బిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

సామాన్య కార్యకర్త సైతం కేంద్ర మంత్రి స్థాయికి చేరడం బిజెపి పార్టీలోనే సాధ్యమని బిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డి అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో మెగా రక్తదాన శిబిరం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డి రక్తదానం చేసి మాట్లాడారు. కార్యకర్తగా ప్రస్థానం మొదలు పెట్టి అంచెలంచెలుగా కేంద్రమంత్రిగా ఎదిగిన బండి సంజయ్ సారథ్యంలో తెలంగాణా రాష్ట్రంలో పార్టీ బలోపేతమైందని, సిద్ధాంతమే ఊపిరిగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజపాయి, లాల్ క్రిష్ణ అద్వాని, నరేంద్ర మోదీ బాటలో కేంద్ర మంత్రి బండి సంజయ్ నడుస్తున్నారని, పార్టీ పరంగా ఆయన చూపిస్తున్న క్రమశిక్షణ కొత్త కార్యకర్తలకు స్ఫూర్తిగా పేర్కొన్నారు.



అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, సీనియర్ నాయకులు జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, పెండ్యాల కరుణాకర్, తూడి రవీందర్, గనబోయిన రాజేందర్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, భూషనవేన శ్రీనివాస్, మంథెన కృష్ణ, కాసనగట్టు విజయ్, ముత్యాల సంతోష్, బండ కరుణాకర్, సాగర్, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర మంత్రి బండి సంజయ్

### ◉ బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా గోదావరి ఖనిలోని రమేష్ నగర్‌లో బిజెపి తిలక్ మండల అధ్యక్షులు ఐత పవన్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు కోమల్ల మహేష్ మార్గదర్శనంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ కర్రే సంజీవరెడ్డి గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, ఎబివిపి సంస్థలలో కింది స్థాయి నుంచి పని చేసుకుంటూ వచ్చి 3 సార్లు కార్పొరేటర్‌గా గెలిచి, కరీంనగర్ ఎంపీగా గెలిచి, అనతి కాలంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి తన నాయకత్వ పటిమతో బిజెపిని అధికారం సాధించే దిశగా తీసుకెళ్లిన నాయకుడు సంజయ్ అని అన్నారు. రెండవసారి ఎంపీగా కరీంనగర్ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిచి



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యత నిర్వహిస్తున్న బండి సంజయ్ నేటి బిజెపి కార్యకర్తలకు మార్గదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంతు గౌడ్, రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, నాయకులు మచ్చ విశ్వాస్, కన్నూరి భాస్కర్, బొడ్డుపల్లి రంజిత్, ఆకాష్ గౌడ్, మాదరబోయిన రాకేష్, తోకల రాజ్ కుమార్, రామగిరి నరేష్, స్వరూప, వేల్పుల శ్రీనివాస్, కందికట్ల రమేష్, ఆడేపు కార్తీక్, సమ్మయ్య, రమణారెడ్డి, రాయమల్లు, రాజేశం, కిట్టన్నా,సదానందం,ప్రవీణ్, ప్రవీణ్, రజనీకర్, అరవింద్ తదితరులున్నారు.

# పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలి

### ❖ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యతని, పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్నికాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎత్తైన మొక్కలు నాటాలని, వాటికి తప్పనిసరిగా ట్రీ గార్డ్ వంటివి ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ వాటరింగ్‌కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా అటవీ అధికారి శివయ్య, ఆర్డీవో రంగారావు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహశీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఫ్రై డే డ్రై డే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అన్ని డివిజన్‌లలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. వివిధ చోట్ల పర్యటించి పూల కుండీలలో, కూలర్‌లలో, పాత టైర్లలో, డ్రమ్ములలో చాలా కాలంగా నిలువ ఉన్న నీటిని పార బోయించడంతోపాటు దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. దోమల నిర్మూలన కొరకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రశాంత్ నగర్ ప్రజా మరుగు దొడ్డిలో సౌకర్యాలను పరిశీలించారు. ఆవరణ శుభ్రం చేయించారు. సిబ్బందిచే పికె రామయ్య కాలనీ, ఖాజీపల్లి, అల్లూరు తదితర ప్రాంతాల్లో



రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి చెట్లు, పొదలు తొలగించారు. ఫైవ్ ఇంక్ లైన్ ఏరియా వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కిరణ్, కుమార స్వామి, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో గోరింటాకు వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లులు, విద్యార్థినీలు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆట పాటతో ఆనందంగా గడిపారు. పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయాలను భావపూర్వకంగా కాపాడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థుల సంస్కారాభివృద్ధికి ఇది ఒక గొప్ప పాఠంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# బిజెపి నేతల రక్తదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు కోమల్ల మహేష్ ఆధ్వర్యంలో రమేష్ నగర్ చౌరస్తాలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి తిలక్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రంజిత్ కుమార్ తాను రక్తదానం చేయడమే కాకుండా అభిమానులతో రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ సందర్శించారు. జిఎం ఛాంబర్‌లో ఏరియా జిఎం బి.వెంకటయ్యతో సమావేశమై ఉద్యోగుల వైద్య సంబంధమైన విషయాలను చర్చించారు. ఏరియా పరిధిలో సెక్టార్ 3 డిస్పెన్సరీలో ఉద్యోగుల వైద్య సేవలు, డిస్పెన్సరీలో సదుపాయాలు, వైద్య సిబ్బంది, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఏరియాకి వచ్చిన ఆయనకు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓటూ జిఎం సంతోష్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర తదితరులున్నారు.

# కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్‌లో కాంప్లెక్స్ గత రెండు రోజులుగా ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికిపెద్దపల్లి జిల్లా ఎఎంఓ డాక్టర్ షేక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ రీడిరగ్, ఎఫ్ఎల్ఎన్ స్టాటజిస్ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. సమావేశానికి ఆర్‌పిలుగా రఘుబాబు, శ్రీనివాస్, రాజేష్, రాజిరెడ్డిలు వ్యవహరిస్తున్నారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజు, శారదా, భూమయ్య, సిఆర్‌పిరామ్ కుమార్, గౌస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కుట్టు మిషిన్లు వితరణ

గంగాధర,ప్రభాత వార్త..



మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధర్ లో ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరు కుట్టు మిషన్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ జాముని రాణి మాట్లా డుతూ చదువుతోపాటు ఒకేషనల్ వృత్తి కోర్సు ల పై దృష్టి సారి ంచాలని అన్నారు. నిత్యజీవితంలో వృత్తి విద్య అనేక విధాలుగా ఉపయోగ పడుతుందని తెలిపారు. కుట్టుమిషన్లు విద్యార్థులు ఉపయోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ కిష్ట, ప్రధానో పాధ్యాయులు జి అనిత కుమారి. పిడి బాబు శ్రీనివాస్.మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యం లో స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేట్ కటింగ్ చేసి, స్వీట్లుపంపిణీ చేశారుఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ జనహృదయ నేత, పేదల పెన్నిది కరీంనగర్ ఎంపీబండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 20 వేల సైకిల్లను అందించాలన్న గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఘనత కేవలం బండి సంజయ్ గారికే దక్కిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మేనేజర్ ప్రశాంత్, అంజయ్య బీజేపీ నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, సంగ నరేష్, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, అనుకారి సాయికృష్ణ, కోటగిరీ ప్రశాంత్, గంగు సంపత్, మెడిచెలిమి చంద్రయ్య, అర్థవెల్లి శ్రీనివాస్, సంతోష్ గుప్తా, సిరిపురం గంగారాం, సులువ సంతోష్, స్వర్గం కళ్యాణ్, జాగిరి రాజేందర్, బొడిగే ఆదిత్య, గడ్డం రమేష్, దూస రాజు, రంజిత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బండి బర్త్ డే సందర్భంగా అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

**మల్యాల, ప్రభాతవార్త** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బర్త్డే సందర్భంగా బిజెపి శ్రేణులు శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మండల కేంద్రంలోని



బ్లాక్ చౌరస్తా వద్ద కేకు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ, కార్యకర్త స్థాయి నుండి జాతీయస్థాయి నాయకుడు, కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన బండి సంజయ్ ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, కష్టపడి పనిచేసి పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు బిజెపి తగిన గుర్తింపు కల్పిస్తుందన్నారు, కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ మాజీ ఎంపిటిసి సంఘం రవి నాయకులు బొట్ల ప్రసాద్, కల్లేటి రమేష్, ముదిగంటి రాజు, కుడుదల రాజయ్య, కో లరాజు, లక్ష్మారెడ్డి, మైపాల్, కొక్కెర మల్లేశం, పొన్నం సాయికుమార్ హర్షవర్ధన్, మధు, ఆనందం, కోన శ్రీనివాస్, హరీష్ ,గౌతమ్, రంజిత్, తిరుపతి, గంగారాం, బందారి రాజు ,రాజశేఖర్, వంశీ, గంగాధర్, శ్రీనివాస్, గడ్డం నడిపి మల్లేశం, గడ్డం చిన్న మల్లేశం, గడ్డం నాగరాజ్ ,భరత్, నల్ల జీవన్, నవీన్ పాల్గొన్నారు,

## సెయింట్ మదర్ తెరిసా లో మెహందీ పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆషాడం మాసం సందర్భంగా మెహందీ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వారి చేతులకు మెహందీ ని వేసుకొని ప్రదర్శించారు ఉపాధ్యాయులు ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలను ఎంపిక చెయ్యగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు .

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బర్త్డే సందర్భంగా చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసిలు గొల్ల సునంద గట్టయ్య సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, నరసింహారెడ్డి, బైరగొని కిట్టు గౌడ్ పెద్ది వీరేశం , ఎడ్ల సురేష్ బూత్ అధ్యక్షులు మెర మధుసూదన్ రెడ్డి, గుండె వెంకటేష్ దయ్యాల శేఖర్, చాతర్ల శ్రీనివాస్, బద్దనపల్లి తిరుపతి, ఐద మారుతి, పాలోజి వెంకటరమణ ఇరుకుల్లా రాజు మొగిలి మహేష్, మొగిలి అంజయ్య, తమ్మిడి రాజు తదితరులు పాల్గొన్నారు

## జనాభా నియంత్రణలో ఉంటే ఆర్థిక అభివృద్ధి

మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త,** జనాభా నియంత్రణలో ఉంటే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన అన్నారు ఈ మేరకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు ర్యాలీ పురవిధుల గుండా కొనసాగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణారావు సూపర్వైజర్ జి శ్రీదేవి జాకీర్ హుస్సేన్ పలువురు ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ మహిళకు అప్పగింత

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన కవిత అనే మహిళ ఈనెల 7న రాజారం నుండి జగిత్యాలకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తన ఐక్యూ మొబైల్ ఫోన్ ఎక్కడో పడిపోయిందని మల్యాల పోలీస్స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేసింది, ఈ మేరకు



మల్యాల పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసి సెల్ ఫోన్ ని ట్రాక్ చేసి వెతికి పట్టుకున్నట్లు, ఈ మేరకు శుక్రవారం సదరు మహిళలకు సెల్ ఫోన్ అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

# చొప్పదండి వార్త

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ లక్ష్మీ కిరణ్

చొప్పదండి ప్రభాత వార్త,



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆర్డీవో మహేశ్వర్ అన్నారు ఈ మేరకు శుక్రవారం చొప్పదండి పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని వారు సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని మండల తహసీల్దార్ నవీన్ కుమార్ ను ఆదేశించారు

## విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాల పంపిణీ

చొప్పదండి ప్రభాత వార్త,



మండల పరిధిలోని వెదురుగట్ట ప్రాథమిక పాఠశాల , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బాలాజీ నగర్ ప్రాథమిక పాఠశాల పిల్లలకు స్కూల్ బ్యాగులు హై స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి గ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏ రవీందర్ రెడ్డి డాక్టర్ ఎల్ ఎన్ రెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మా వంతు సహాయంగా పేద పిల్లలకు నోట్ బుక్స్ బ్యాగ్స్ ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవంలో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర అశోక్ రెడ్డి , గౌడ వెంకన్న అనిత, మహేష్ మధు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గీత, లిటిల్ ఐలాండ్ పాఠశాలల్లో బోనాల వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం లిటిల్ ఐలాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ కణాచిగా నిలుస్తుందని అన్నారు విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా వెళ్లి అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో గీతా విద్యాలయం చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి డైరెక్టర్ లింగారావు లిటిల్ ఐలాండ్ కరస్పాండెంట్ కడారి రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం

**◉ వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు పరమేష్**

**◉రూరల్ బిజెపి ఆధ్వర్యంలో**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండల బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కొరకై సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పరమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అలాగే గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధుల గురించి అభివృద్ధి పనులపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలపాలని సూచించారు. ఎన్నికలలో పక్క ప్రణాళికతో ముందుకు సాగుతూ గెలుపే లక్ష ్యంగా పని చేయాలని సూచించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో తప్పకుండ గుర్తింపు ఉంటుందని అన్నారు. మండల కార్యవర్గం విస్తరణలో భాగంగా మండల అధికార ప్రతినిధిగా సుంకరి నరేందర్ ను నియమించారు. అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని ఘనంగా



నిర్వహించారు. వేములవాడ రూరల్ మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ ఆవునూరి తిరుపతి ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్ వనపర్తి పరశురాములు ఉపాధ్యక్షుడు పల్లికొండ నారాయణ కార్యదర్శి చిందం కుమార్ బూత్ అధ్యక్షులు ఆడేపు విజయ్ కల్లెట్ల నరేష్ జంగం నరేష్ లక్క బత్తుల సురేష్ బండ గోపాల్ సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంట గౌతమ్ సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్ చిట్టిపెల్లి రవికిషోర్ ఉప్పుల గౌతమ్ సామోజు గౌతమ్ పోగుల రాకేష్ దుద్దేటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ బిజెపి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా బుర్ర శేఖర్ మాట్లాడుతూ హిందూ ధర్మానికి కట్టుబడి ఎన్నో కార్యక్రమాలు చేసి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు ,రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జింక అనిల్, ఏ రెడ్డి రాజిరెడ్డి గుండె కార్ల లక్ష్మణ్ నర్సింగ్ గోజు శంకర్ చంద్రగిరి ప్రశాంత్ ముద్దంగుల అంజన్న గోనె భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి సంజీవరెడ్డి ఎర్రగుక్కుల రమేష్ చల్ల నర్సయ్య తిప్పర వేణి రాజు చింతకుంట నరసయ్య చిట్ల అంజన్న సోలంకి అరవిందు రెడ్డవేరి రాజు రెడ్డవేని శ్రీనివాస్ నాగుల సురేష్ బూర శేఖర్ ముద్దంగుల రవి పోచంపల్లి భాను జింక శేఖర్ బాలకృష్ణ కంసాని రాము జక్కుల మధు గంట మహేష్ తరంగాని మల్లేశం గుగ్గిళ్ళ చిన్న రేగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## క్యాబినేట్ ఆమోదం చారిత్రాత్మక నిర్ణం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్యాబినేట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని మరోసారి చాటుకుందని అన్నారు. ఎంత జనాభాకు అంత వాటా (జితనీ ఆబాదీ... ఉతనీ హిస్సేదారీ) ఉండాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటనను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొస్తోందని అన్నారు. తెలంగాణ క్యాబినేట్ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థల్లో బిసిలకు పెద్ద ఎత్తున మేలు కలుగుతుందని, రాజకీయంగా బిసిలు ముందడుగు వేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

**బిఆర్ఎస్ డీఎన్ఎలోనే బిసి వ్యతిరేకత, బిసిలపై ద్వేషం ఉంది...**


సర్వేను ఫెయిల్ చేయాలనే ఉద్దేశ్యంతో కెసిఆర్, హరీష్ రావు, కెటిఆర్ ఈ సర్వేలో పాల్గొనలేదని, సర్వేపై విషం చిమ్మారని, సర్వేపై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. ప్రస్తుతం 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినేట్ ఆమోదించిన తర్వాత కూడా బిఆర్ఎస్ నేతలు విషం చిమ్మే ప్రచారాన్ని ఆపాడం లేదని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ డీఎన్ఎలోనే బిసి వ్యతిరేకత, బిసిలపై ద్వేషం ఉందని అన్నారు.

## వైభవంగా ఆషాడ మాసం బోనాలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ బద్ది పసోచమ్మ అమ్మవారికి ఆషాడ మాస బోనాలను వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉద్యోగులు ఆలయంలో కోడె మొక్కు, స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఉప్పు గడ్డ వీధిలోని యూనియన్ ఆఫీస్ నందు బోనం, పుణ్యాఃవచనం, అర్చకులచే గ్రామ దేవత, శీతల దేవత పూజ చేసి ఊరేగింపుగా వెళ్లి శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్జిఓ




అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గజ్వేల్లి రమేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, హర్మిందర్ సింగ్, రాగి శ్రీనివాస్, కరీంనగర్ టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, గంగారపు రమేష్, సిరిసిల్ల జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు ఎల్సాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి సుదర్శన్, శివ సాయి, జగిత్యాల టిఎన్జీవో అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డిలతోపాటు రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, కార్యదర్శి పురాణం వంశీ, గౌరవ అధ్యక్షులు అప్పాల కిషన్ చంద్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, రాంకిషన్ రావు, ఏఈఓలు శ్రవణ్ కుమార్,జయ కుమారి, బి.శ్రీనివాస్, పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, పూజిత, శ్రీరాములు, యాదగిరి గుట్ట ఆలయ సిబ్బంది ఉన్నారు. బోనాల కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు, ఏనుగు మనోహర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## చందుర్తిలో కళాజాత ప్రదర్శన

చందుర్తి జులై 11 ప్రభాతవార్త:



ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో (ఐకెపి) ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఐకెపి ఏపీఎం రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను బలోపేతం చేయుటకు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధిపై రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. పాఠ శాలలో విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టడం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో ప్రాధాన్యత, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఎరువుల దుకాణాల ఏర్పాటు చందుర్తి మండలానికి ప్రగతి మండల సమైక్య ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సును అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు, ఈ కార్యక్రమంలో సీసీలు వనజ, శ్రీనివాస్ వివోఏ లు మమత, అంజలి పద్మ కవిత,అజిత, అనురాధ, శేషాద్రి మహిళలు కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## చందుర్తిలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

చందుర్తి జులై 11 ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తిలో శ్రీ మహాలక్ష్మి ్మ ఆలయం. మార్కం డేయ ఆలయంలో బండి సంజయ్ జన్మదిన సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. అలాగే బండికి మరిన్ని పదవులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త సత్తయ్య, షిరిడి మల్లేశం. హనుమయ్య చారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

చందుర్తి,జూలై11: ప్రభాతవార్త:

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చందుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి చేపట్టారు. మండల వ్యాప్తంగా సుమారు వందకు పైగా ఉపాధ్యాయుల నుండి సభ్యత్వాలు సేకరించినట్లు ఆయన తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వెంటనే కూల్చివేయాలని ,వర్షాకాలం వల్ల శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల వల్ల విద్యార్థులకు ప్రాణహాని జరగవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం మండల అధ్యక్షుడు గుడిమల్ల సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ మంగళగిరి చక్రపాణి, అంబటి శంకర్, గడప రఘుపతిరావు, మండల ప్రధాన కార్యదర్శులు మెట్ట మహేష్,జిల్లా కౌన్సిలర్లు గుండబోయిన శ్రీనివాస్, కొమ్మ జనార్ధన్ కుమార్, జలంధర్ రెడ్డి లు ఉన్నారు.

# మంథని వార్త



# పోలీస్ స్టేషన్లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టేలా చేసుకోకండి

### బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టద్దు పింక్ డైరీలో పేర్లు నమోదు చేస్తున్నాం

మంథని ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లను వివరిస్తున్నారు వారు చేసే చేష్టలకు త్వరలో పోలీస్ స్టేషనులకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బోర్డులు పెట్టేలా చేసుకోవద్దని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం మంథని కోర్టు ప్రాంతంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు విధులు నిర్వహిస్తున్న వారికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రకారమే ఉద్యోగాలు వచ్చాయని గుర్తించాలని అన్నారు. రామగిరి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్‌పైన పోలీసుల అక్రమ కేసులు పెట్టి కోర్టులో హాజరు పరచి అబాసు పాలైనారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న తమపై అణిచివేయాలనే ఆలోచనతో మంత్రి తెలివిగా ఇక్కడ బీసీ, ఎస్సీ అధికారులను పెట్టించి తమపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చుపెట్టి మంట కాగుతున్నారని, పోలీసులను వాడుకోవడం మంత్రి కి అలవాటేనని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితులపై పోలీసులకు వివరించడం జరిగిందని, పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదన్నారు. మంథని సీఐ, రామగిరి ఎస్ఐతో పాటు పెద్దపల్లి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. ఓ ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పెద్దపల్లిలో తల్లిదండ్రులకు అప్పగించారని, అయితే తాలిబొట్టు తీసేసి ఇబ్బందిపెడితే మళ్లీ రామగిరికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలుగా అక్కడకు వెళ్లిన పూదరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ వైపు ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పదేపదే చెప్తుంటే ఇక్కడ మాత్రం పోలీసులు కులాంతర వివాహాలను అడ్డుకుని కులాలను మాత్రమే ప్రోత్సహిస్తున్నారని అన్నారు. పెద్దపల్లి, రామగిరి ఎస్ఐలపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో పెద్దపల్లి ఎస్ఐని మప్టీలో రామగిరికి ఎలా పంపించారో ఏసీపీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో అక్రమ కేసులు పెట్టిన జక్కు శ్రావన్, జువ్వాజి తిరుపతి, నేడు పూదరి సత్యనారాయగౌడ్‌ల విషయంలో కోర్టు తీర్పును చూసి పోలీసులు అవమాన పడాలన్నారు. సమాజంలో న్యాయ వ్యవస్థల ద్వారా ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది కనుకనే ఈ కేసులను తిరస్కరించారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు తప్పుడు భయపడేది లేదని అన్నారు. డిసెంబర్ లోగా పోలీసులలో మార్పు రాకపోతే బోర్డులు పెట్టక తప్పదన్నారు. అంతేకాకుండా రామగిరి మండలంలో గంజాయికి అలవాటు పడి బాల్యం చెడిపోతుందని, మంథని జేఎన్‌టీయూ వల్ల యువత డ్రగ్స్ కు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయని అన్నారు. అలాంటి వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసు కోవాలని కానీ తప్పుడు కేసులు పెడుతూ భయాందోళనలకు గురి చేస్తామంటే సహించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. చట్టం పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది తమను కంట్రోల్ చేసి అక్రమ కేసులు పెట్టడానికి కాదనే విషయాన్ని ఈ ప్రాంత పోలీసులు గమనించాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## భారత సేవా రత్న అవార్డుకు తూర్పాటి తిరుపతి ఎంపిక

మంథని ప్రభాతవార్త



భారత సేవా రత్న అవార్డుకు తూర్పాటి తిరుపతి (నాని) ఎంపికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28న ముంబైలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చేతుల మీదుగా అవార్డు అందుకొనున్నారు. మంథని పట్టణానికి చెందిన నృత్య కళాకారులు తూర్పాటి తిరుపతి అవార్డుకు ఎన్నిక కావడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్



మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఇండస్ట్రియల్ టూర్ కు తీసుకువెళ్లారు. ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా మంచిర్యాల జిల్లా జైపూర్ పవర్ ప్లాంట్ సందర్శించారు. పవర్ జనరేషన్, వాటర్ స్టీమింగ్, బొగ్గు ఏ విధంగా వాటర్ వేడి చేస్తుంది, వేడి అయినటువంటి వాటర్ నుండి వచ్చేటువంటి స్టీమ్ ద్వారా ఆ మిషన్ రన్ అయినప్పుడు పవర్ ఏ విధంగా జనరేట్ అవుతుంది అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయుని సంతోష్, డాక్టర్ దొమ్మటి రవి, మంథని రాజశేఖర్, ములకల రాజశేఖర్, మంజుల, అనిత, ధనంజయ్ లు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేసి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

**- డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ టి.శేఖర్ -**

### ముత్తారం మండలంలో పంటల పరిశీలన

ముత్తారం, ప్రభాతవార్త





రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేసి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ టి.శేఖర్ సూచించారు. జిల్లాలో రెండవ రోజు పర్యటనలో భాగంగా ముత్తారం మండలంలోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడేడు గ్రామాలలో ఉద్యాన పంటలైన టమాట, వంకాయ, బెండ, తీగ జాతి కూరాయలైన సొరకాయ, బీరకాయ, ఆయిల్ పామ్ పంటలను క్షేత్ర స్థాయిలో శుక్రవారం ఆయన పరిశీలించారు. అడవి శ్రీరాంపూర్‌లో గత మూడు సంవత్సరాల కింద నాటిన కల్యాణపు రయమల్లు, నాంసాని సమ్మయ్య ఆయిల్ పామ్ తోటు గెలలు కోతకు రావడంతో తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటలో అంతర్ పంటగా కూరగాయాలు, పూలతోటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరిపట్టు పరిశ్రమ శాఖ అధికారి సి.జగన్మోహన్ రెడ్డి మాట్లాడులూ ఆయిల్ పామ్ పంటలను సాగు చేసినందుకు గాను ఎకరంకు 4200 రూపాయలు, అంతర్ పంటలకు రాయితీ కల్పించడం జరుగుతుందని, రైతులందరూ ఈ వానాకాలంలో ఆయిల్ పాం పంటను సాగు చేయాలని, రాయితీలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఎ.జ్యోతి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, అనిల్, రైతులు రాజేశ్వర రావు, సమ్మయ్య, దేవేందర్ తదితరులున్నారు.

## మంథనిలో ఘనంగా రవీందర్ రావు జన్మదిన వేడుకలు



మంథని రూరల్ ప్రభాతవార్త

కెడిసిసి బ్యాంక్ మంథని బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉదయశ్రీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సహకార బ్యాంక్, సహకార సంఘాల్లో కొండూరు రవీందర్ రావు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. అంతేకాకుండా సహకార బ్యాంక్ ను అన్ని విధాల అభివృద్ధి పరిచి జిల్లా, రాష్ట్రంలో, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావడంతో పాటు అనేక అవార్డులను సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిఈ సందెబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ పోతరాజు సతీష్ కుమార్, సిబ్బంది మహేందర్, సాయి,ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## కొండూరి రవీందర్ జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త



అడవీ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో కెడిసిసి బ్యాంక్, ఎన్ఎఎఫ్ఎన్ సిఓబి చైర్మన్ కొండూరి రవీందర్ జన్మదిన వేడుకలను కెడిసిసి బ్యాంక్ మేనేజర్ విష్ణు భక్తుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఒడెలు, డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ దిలీప్, ఎఫ్ఎలోసి మోహన్ రావు తదితరులున్నారు.

## అధిక జనాభాతో మనుగడకు మించిన భారం

ముత్తారం, ప్రభాతవార్త



ప్రపంచంలో జనాభా పెరుగుదల వల్ల వాతావరణంలో, రవాణా, నీరు, ఆశ్రయం, ఆహారం, సామాజిక సౌకర్యాల్లో మనుగడకు మించిన భారం అవుతుందని ముత్తారం మండల వ్యవసాయాధికారి డాక్టర్ అమరేందర్ రావు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలో జనాభా నియంత్రణపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనాభా పెరుగుదలతో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. జనాభా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రేసిమణి, రమాదేవి, రవళి, అనిల్, జగదీష్, స్రవంతి, సంధ్య, స్వప్న తదితరులున్నారు.

# వీధి కుక్కల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

- పిల్లలు వీధిలోకి వెళ్లాలంటే వణుకు
- జాడ లేని ,కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

ఎండపల్లి, ప్రభాతవార్త:







మండలంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలు బెడద ఎక్కువవుతుంది , వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తు చిన్న పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నాయి, దీంతో అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి, కొన్ని గ్రామాల్లో వీధి దీపాలు పని చేయకపోవడం తో ఆయా గ్రామాల్లో రోడ్లపైకి వెళ్లాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు గతంలో ఆయా గ్రామాల్లో కుక్కలను బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడం వంటివి చేసేవారు ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది, ఇటీవల అంబారిపేటలో ఏకాదశి పండగకు వారం ముందు కూడా పిల్లలు రోడ్లపైకి వచ్చి ఆడుకుంటుంటే కుక్కలు దాడులు చేయడంతో ఆయా గ్రామ ప్రజలు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు, వీధి కుక్కలకు జెడిసి చిన్నపిల్లలు బడికి వెళ్ళడానికి జంకుతున్నారని ఇంటి ముందు సేద తీరుతున్న వృద్ధులకు పిల్లలకు వీధి కుక్కలు ప్రమాదకరంగా తయారయ్యాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిబంధనల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణం ప్రజలకు ప్రమాదకరంగా మారిన విధి కుక్కలను నిర్మూలించే విధంగా చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు,పంచాయతీ కార్యదర్శి అంబారిపేట గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం,పలువురిని గాయపరిచిన విషయమై పంచాయతీ కార్యదర్శుల వివరణ కోరగా పశువైద్యాధి అధికారులకు సమాచారం ఇచ్చామని ,అధికారుల సూచన మేరకు కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు,మండల పశు వైద్యాధికారి మనోజ్, ఆంటీ రేబిస్ టీకాలు సిద్ధంగా ఉన్నాయని, ఒకవేళ పలువుని గాయపరిచిన వీధి కుక్కలకు రేబిస్ సోకినట్లయితే ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది సహకారంతో వీధి కుక్కలకు ముందస్తుగా యాంటీ రేబిస్ టీకాలు వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని రాపల్లెకు వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డంగా ఏపుగా పెరిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారుటు ఎదు రుగా వచ్చే వాహనాలను గుర్తించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు.మూల మలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా ఉందని ఎదురుగా వచ్చే వాహనాలు ఏర్పడటం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితి ఇలా ఉన్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే చొరవ తీసుకుని రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి వాహనా దారులు ప్రమాదాల బారిన పడకుండా ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## మల్లన్న పేట పాఠశాలలో గోరింటాకు ఉత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఆషాడ మాసం సందర్భంగా మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు గోరింటాకు ఉత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ల అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయం అనిగోరింటాకు చర్మాన్ని చల్లబరచడానికి సహాయపడుతుందన్నారుగోరింటాకులో ఉండే ఔషధ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి వర్షాకాలం లో వచ్చే చర్మ రోగాల బారి నుండి కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయురాళ్ళు సత్య, విజయ, స్రవంతి విద్యార్థినిలు పాల్గొన్నారు.



## కేడీసీసీ బ్యాంకింగ్‌పై విద్యార్థులకు అవగాహన

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి పాఠశాలలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాంకింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థుల్లో చైతన్యాన్ని కల్పించింది ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూవిద్యార్థులకు బ్యాంక్ ఖాతా ప్రారంభ విధానం, డబ్బు డిపాజిట్ అలాగే విత్‌డ్రా చేయడం, క్రెడిట్ ఓచర్, డెబిట్ ఓచర్ వంటి విషయాలను విపులంగా వివరించారు. బ్యాంక్ ఖాతా ప్రారంభానికి అవసరమైన సర్టిఫికెట్లు, వివరాలు తెలిపారు అదేవిధంగా వీడియో గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, ఇలా చేస్తే బ్యాంక్ ఖాతా దొంగిలింపు ప్రమాదం ఉందని హెచ్చరించారు ఏటీఎం ద్వారా డబ్బు ఎలా తీసుకోవాలో, ఆన్‌లైన్ పేమెంట్స్ ఎలా సురక్షితంగా చేయాలో వివరించారు. డబ్బు పొదుపు అలవాటు, బ్యాంకుల్లో డబ్బు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపించేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సీఈవో అంజిరెడ్డి అసిస్టెంట్ మేనేజర్ ప్రత్యూష, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్, బ్యాంక్ సిబ్బంది శ్రీకాంత్, భాస్కర్, శివకుమార్, రాము, పి ఎ సది, ప్రధానోపాధ్యాయులు శాంబయ్య ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు సంబరాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల: ఆషాడమాసం శుక్రవారం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో శుక్రవారంనాడు మహిళలు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొని గోరింటాకు సంబరాలు జరుపుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఆలయంలో జరిగిన గోరింటాకు సంబరాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు.

# ధర్మపురి వార్త

## బీసీల రిజర్వేషన్ల పెంపుపేరుతో మరో మోసం

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవారి చందు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని బీసీలను మోసం చేయడానికి మరో కొత్త నాటకానికి తెరలేపిందని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు ఆవారి చందు అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. గతంలో సొంతంగా ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఒక్క రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయలేదని చట్టబద్ధతలేని ఆర్డినెన్స్ కోర్టులో నిలబడదని వారికి తెలుసన్నారు. ఎవరైనా కోర్టుకు వెళితే ప్రతిపక్షాల పైన నెపం నెట్టాలన్న దుర్బుద్ధితో ప్రభ్నుత్వ వ్యవహరిస్తుందని స్థానిక ఎన్నికల నుండి తప్పించుకోవటానికి ఈ తరహా మోసానికి పాల్పడుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుంటే బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బోల్లం రమేష్,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్,యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్, మాటేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

ధర్మపురి, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు.స్థానిక నంది విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ల చిత్రప టాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి అను కూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపిరిశెట్టి రాజేష్, జక్కు రవీందర్, నేదునూరి శ్రీధర్, సీపతి సత్యనారా యణ,రఫీయొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాల సీజ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షి ంచేదిలేదని గొల్లపల్లి ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి అన్నారు. నెంబర్‌ప్లేటు లేకుండా రోడ్లపై నడుతున్నా వాహనాలను పట్టుకునేందుకు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలో నెంబర్ ప్లేటులేని ఎనిమిది బైక్‌లను పట్టుకున్న పోలీసులు సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నెంబర్ ప్లేటు బిగించుకోవాలని వాహనదారులకు సూచించారు. అనంతరం ఎస్ఐ మట్లాడుతూ మైనార్లు డ్రైవ్ చేసినా, లైసెన్సు లేకుండా రోడ్లపైకి వాహనాలు వచ్చినా అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేస్తామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.

# సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వకుండా అర్రలో.. పెట్టుకుంటే ఏం లాభం..? :

❖ ఒడితల ప్రణవ్

❖ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీరు మార్చుకోవాలి

❖కోపం ప్రభుత్వం మీదనా..? ప్రజల మీదనా..?

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు, ఆనారోగ్యంపాలై ఆసుపత్రుల వెంట తిరిగి అప్పుపాలైన వారికి అంతో.. ఇంతో.. ఆదుకోవడానికి ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ చేయుతనిస్తుండగా, పేదింటి ఆడపిల్లల పెళ్ళిల కోసం ఆ కుటుంబం అప్పుల బారినపడకుండా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు ప్రభుత్వం నుండి నేరుగా నియోజకవర్గాలకు అందజేస్తుంటే.. మూడు మాసాలుగా లబ్దిదారులకు ఇవ్వకుండా అర్రలో పెట్టుకుంటే.. మీకు ఒరిగేదిమిటి..? ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీరు మార్చుకోవాలి.. నీకు కోపం ప్రభుత్వంపై ఉంటే అసెంబ్లీలో తేల్చుకో..? నియోజకవర్గంలోని పేద ప్రజల మీద కాదని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కౌశిక్‌రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు.

శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల సిఎంఆర్ఎఫ్ చెక్కులను 150మంది లబ్దిదారులకు ప్రణవ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. 16లక్షల పైచిలుకు విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల కుటుంబాలను ఆదుకోవడానికి గడిచిన 18మాసాల కాలంలో 1600కోట్ల రూపాయలు సిఎంఆర్ఎఫ్ పథకం కింద అనారోగ్యంపాలైన ప్రజలను ఆదుకోవడం జరిగిందని ప్రణవ్ వెల్లడించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలను నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి కేసిఆర్ కుటుంబానికి అంకితమైపోయారని, కనీసం లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేసే తీరిక ఆయనకు లభించడంలేదని ప్రణవ్ బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. చెక్కులు ఇవ్వకుంటే ప్రభుత్వం ప్రోటోకాల్ విస్మరించిందని కోర్టుకు వెళ్తావు. కోర్టు ఆధేశాలను గౌరవించి లబ్దిదారుల చెక్కులు ఎమ్మెల్యేకు ఇస్తే.. దగ్గర పెట్టుకుంటావు. మూడు మాసాల గడువు తీరిపోయాక లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వడం ఎంత వరకు సబబు, నీ కోపం ప్రజల మీదనా.. అంటూ కౌశిక్‌రెడ్డిని ప్రణవ్ ప్రశ్నించారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కౌశిక్‌రెడ్డి ఒక ఎమ్మెల్సీగా, ఒక ప్రభుత్వ విప్‌గా, ఒక శాసనసభ్యునిగా ఉంటూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఒక డబుల్ బెడ్‌రూం ఇండ్లైన పంపిణీ చేసారా..? అలాంటిది ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వడం లేదని గుడిసెల ముందు ఫోటోలు దిగి, సినిమా రీల్ తీసి, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం సరైందికాదని విలేకరుల సమావేశంలో ప్రణవ్ ఎద్దెవ చేసారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని ఇప్పటికే నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, రానున్న నెలరోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని ప్రణవ్ తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి శాసనసభ్యునిగా గౌరవంగా మసలుకోవాలే తప్ప. నేర చరిత్ర కల్గిన కౌశిక్ ఎదుటివాళ్లను విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై అక్కసు వెల్లబోస్తున్నాడని, తాను చేసిన తప్పుడు పనులకు చట్టం ఆయనపై పలు కేసులు నమోదు చేసిందని, ఆయన కేసులతో ప్రభుత్వానికి సంబంధంలేదని ప్రణవ్ తేల్చిచెప్పారు. సినిమా డైలాగ్‌లు.. రప్ప.. రప్ప.. ఆడిస్తానని, నాపై కన్ను పెడితే ఎకె 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని, నిజజీవితంలో అవి జరగవని, ఆడైలాగ్‌లు సినిమాలకే పరిమితమని ప్రణవ్ స్పష్టం చేసారు.

### ❖ 42శాతం బిసి రిజర్వేషన్... ప్రభుత్వ వరం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ, బిసి కులగణన నిర్వహించి, 42శాతం బిసి రిజర్వేషన్ క్యాబినేట్ మీటింగ్‌లో

అమోదించడం బిసిలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వరమని ఒడితల ప్రణవ్ కొనియాడారు. బిసిల మనోభావాలను గౌరవించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, క్యాబినేట్ మంత్రులకు ప్రణవ్‌బాబు బిసిల



పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బిసి రిజర్వేషన్‌తోనే ప్రభుత్వం ఎన్నికలలో ముందుకు పోతుందని, అన్ని వర్గాల మన్నలను పొందుతుందని ప్రణవ్‌బాబు తేల్చిచెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు నేరవేరుస్తూ పోతుందని, ఆరు హామీలతో పాటు నిరుద్యోగ యువతకు ఇప్పటికి 50వేల ఉద్యోగాలు నియమకం చేయడం జరిగిందని, రేపు రానున్న మూడు నెలల్లో మరో 60వేల ఉద్యోగాల నియమాకానికి ప్రభుత్వం కసరత్తు నిర్వహిస్తుందని ప్రణవ్ బాబు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్రానికి 2లక్షలకోట్ల నిధులను పెట్టుబడుల రూపకంగా తెలంగాణ రాష్ట్రానికి తీసుకురావడం. రేపు భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు వరమని ప్రణవ్ అన్నారు. ప్రజల అవసరాలను తీర్చడం వారికి అందుబాటులో ఉండడం నాయకుని లక్షణం అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 18మాసాలుగా నియోజకవర్గ ప్రజలు రాజకీయ పార్టీలను, నాయకులను సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తున్నారని రేపు రానున్న స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని ప్రణవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయాస్వామి దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, తోట రాజేంద్రప్రసాద్, పొలంపల్లి

శ్రీనివాస్‌రెడ్డి, పుల్లూరి సదానందం, సందమల్ల బాబు, సొల్లు బాబు, వేముల పుష్పలత, ఆలేటి సుశీల, లంకదాసరి లావణ్య, సొల్లు సునీత, మేకల తిరుపతి, ఎర్ర రవీందర్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### ❖ఇల్లందకుంటలో..

### ❖బిసి బిల్లు రిజర్వేషన్ క్యాబినేట్‌లో అమలు చెందడం చారిత్రాత్మకం



తెలంగాణ రాష్ట్రంలో అపర అయోద్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి సన్నిదిలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి రిజర్వేషన్ సంబరాలలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్బంగా బాణసంచా టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సంబరాలలో పాలుపంచుకున్న ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషన్ అమలుకావడం క్యాబినేట్‌లో అమోదం పొందడం చారిత్రాత్మకమని ప్రణవ్ కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిల వెనుకబాటును గుర్తించి, అన్ని రంగాలలో బిసిలకు సముచిత స్థానం కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో నా బోతు.. నభవిష్యత్తు అన్న రీతిలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మరో నెల రోజుల్లో రెండోవ విడుత ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక పూర్తవుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చివరి ఇళ్లు నిర్మించేదాక ప్రభుత్వం తన నిరంతర ప్రక్రియను కొనసాగిస్తుందన్నారు. బిసి బిల్లు అమలుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంతి రేవంత్ రెడ్డి, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, శ్రీహరి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడలకు ప్రణవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిసి రిజర్వేషన్ భవిష్యత్తుల్లో రాజకీయ, విద్య, ఉద్యోగంలో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రణవ్ తేల్చి చెప్పారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రణవ్‌కు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో సీతరామచంద్రస్వామి ఆలయ చైర్మన్ ఇంగిలే రామరావు, ఎక్కటి సంజీవరెడ్డి, కల్లెం సత్యనారయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు కొడం రజిత, బుర్ర రమేష్, కనుమల్ల సంపత్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్**

ప్రభాతవార్త కొనరావుపేట:



ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,నేరాల నియాత్రణయే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తు గ్రామాలను తరచు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసులు,కోర్టు కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకుతీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించిన ఎస్పీ.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎ అమలు చేసిన తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు వారికి ఉన్న సమస్యలు గురించి అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్,రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలనిసూచించారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది,అధికారులు పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేస్తూ తరచు తనిఖీ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటిన అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి వాలీబాల్ ఆడిన ఎస్పీ ఎస్పీవెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## వార్త కథనానికి స్పందన

**చందుర్తిలో చేపట్టిన పారిశుధ్య పనులు**

చందుర్తి జూలై 11 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం .... పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది...... అనే వార్త కథనం ఈనెల 10వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో వార్త ప్రచురణ కాగా స్పందించిన ఎంపీడీవో రాధ, ఎంపీ ఓ ప్రదీప్ శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందితో పారిశుధ్య పనులను చేయించారు, గ్రామంలో గచ్చుబావి కాలనీ, బ్యాంకు కాలనీ ప్రధాన వీధుల్లో డ్రైనేజీ ల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు, గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో పలువురు విష జ్వరాల బారిన పడుతుండగా అధికారులు బ్లీచింగ్ చల్లి పారిశుధ్యాని మెరుగుపరిచారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి హాజరయ్యారు. గౌతమీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు మురళీధర్ శర్మ నేతృత్వంలో హనుమాన్ అభిషేకం, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలలో ఉన్న ఆవులకు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహారాన్ని ఏర్పాటు చేశారు. గోమాత పూజ నిర్వహించి పశు సంరక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ, బిజెపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి, సిలువేరు అంజి, ఈదునూరి చిరంజీవి, అయోధ్య తిరుపతి, ఆంకరి భరత్, దండు సాయి పవన్, జక్కని బాలు, సిలారపు కళ్యాణ్, బూడిద హర్ష, శ్రీకాంత్ తదితరులున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి

### -కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రుద్రంగిలో సంబరాలు

రుద్రంగి ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. శుక్రవారంరుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. క్యాబినెట్ సమావేశంలో బిసి రిజర్వేషన్ ను పెంచేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రులు చెప్పడం సంతోషకరమని, గతంలో ఏ ప్రభుత్వాలు చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందని, బీసీలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతుందని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ పెంచేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి బీసీలమంతా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ ఉపసర్పంచ్ బైర గంగ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, గండినారాయణ, కొమిర శంకర్, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుకి పరామర్శ

మంగపేట జూలై8, ప్రభాత వార్త.

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లి గారైన రేగా నర్సమ్మ కోల్పోవడం బాధాకరం అన్నారు ములుగు జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లిగారైన రేగా నర్సమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇంటికి వెళ్లి పరామర్శించిన ధైర్యంగా ఉండాలని లక్ష్మణ్ బాబు రేగా కాంతారావు తల్లిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. రేగా కాంతారావు తల్లి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## మొక్కలు నాటాలి ...పర్యావరణాన్ని కాపాడాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



మొక్కలు నాటాలి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీత్ బాబాసాహెబ్. జిల్లా అటువైద్యాధికారి బాలమణి అన్నారు శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా అటవీ అధికారులచే కొనరావుపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమకన్నా తల్లి పేరు పేరుతో ఒక మొక్కను నాటాలని తల్లిని ఎంత ప్రేమగా చూస్తామో ఆ మొక్కను కూడా ఆ విధంగానే చూసి ఐదు వృక్షాలుగా ఏర్పడానికి కృషి చేయాలని అన్నారు చెట్టు ప్రగతికి మెట్టు అని ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వృక్షాలుగా ఏర్పడితే పర్యావరణం కాపాడి వర్షాలు సమృద్ధిగా పడతాయని అన్నారు జిల్లా అటవీ అధికారి బాలమణి మాట్లాడుతూ అడవులను సంరక్షి ంచి వాటిని కాపాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అడవులలో మొక్కలు నాటితే అవి వృక్షాలుగా ఏర్పడి పర్యావరణాన్ని కాపాడే కాకుండా అవి మనిషి మనుగడను కాపాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య అటవీ అధికారి ఎండి కలీలోద్దీన్ అటవీ క్షేత్రాధికార, పి శ్రీనివాస్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ , బి అభిషేక రావు సుదర్శన్ ఫారెస్ట్ బీట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, లింబయ్య మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహా చారి బిజెపి రాష్ట్ర నాయకులు గొట్టె రామచంద్రం జింక వెంకటి ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అదేవిధంగా ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు



జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి ్మ సేవా సమితి అధ్వ ర్యంలో శుక్రవారం ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, పాడ్యమి పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకు మార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పిం చారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత జయశ్రీ, శ్రీనిజ, సంధ్య, సుజాత, దేవి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు సంబరాలు



జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల: ఆషాడమాసం శుక్రవారం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో శుక్ర వారంనాడు మహిళలు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొని గోరింటాకు సంబరాలు జరుపుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరు కున్నారు.ఆలయంలో జరిగిన గోరింటాకు సంబరాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు.

### హరితహారం చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని

## ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చిన ఆవుల ముత్తయ్య

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 492 లో గత రాష్ట్ర ప్రభుత్వ ఎంజి ఎన్నార్జి ఈజీఎస్ కింద అనేక డబ్బులు ఖర్చు పెట్టి హరితహారం చెట్లు నాటారు ఈ హరితహారం చెట్లను దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో నాటారు అప్పుడు పెట్టిన జామ పండ్ల చెట్లు ఇప్పుడు పూత కాత దశలోనే ఉన్నాయని వాటిని కొంతమంది తొలగించి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొనేందుకు ప్రయత్నం చేశారని మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య శుక్రవారం ఎంపీడీవో జి తిరుపతికి వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా ముత్తయ్య మాట్లాడుతూ మడక గ్రామంలో 492 సర్వే నెంబర్ లో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో పెట్టిన పండ్ల చెట్లు పూతకు కాతకు వచ్చిన తరుణంలో కొంతమంది వాటిని జెసిపి ద్వారా తొలగించి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని దీనిపై అధికారులకు తెలిసిందా తెలవలేదా దీనిపై ఒక అవగాహనకు రావాలని ఇంత జరుగుతున్న ఎందుకు దీనిపై గ్రామ కార్యదర్శి చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని మండిపడ్డారు ఈ ఆక్రమానికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై తప్పకుండా చర్యలు గనుక తీసుకోకపోతే ఎంత దూరమైనా వెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకునేదాకా విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం క్షమించరాని నేరమని దీనిపై రాజి పడే ప్రసక్తే లేదని ఆవుల ముత్తయ్య హెచ్చరించారు.

## ఖనిలో '100 ది' సినిమా రిలీజ్ సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని పట్టణానికి సినీ నటుడు సాగర్ (ఆర్‌కే నాయుడు) నటించిన '100 ది' సినిమా స్థానిక న్యూ అశోక్ థియేటర్‌లో రిలీజ్ అయిన సందర్భంగా సంబురాలు ఘనంగా నిర్వహించారు. సాగర్ మిత్రులు, పద్మశాలి సేవా సంఘం నాయకులు, జనసేన నాయకులు, కుటుంబ సభ్యులు వేరు వేరుగా సినిమా రిలీజ్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ తల్లిదండ్రులు చేతుల మీదుగా కేక్ కట్ చేసి, బాణ సంచా కాల్చారు. అనంతరం సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా పలురు వక్తలు మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతానికి పద్మశాలి సాగర్ నటించిన 100 ది చిత్రం ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులకు దగ్గరగా ఉందని, సాగర్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించిన చిత్రం ద్వారా ప్రేక్షకులకు మంచి మేసేజ్ అందించిన తీరులో ఇక్కడి ప్రజలు అందరూ సినిమా చూసి సాగర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్ అమ్మ నాన్నలతోపాటు అభిమాన సంఘాల ఐక్య వేదిక నాయకులు గుండేటి రాజేశ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండారి రాజమల్లు, బూర్ల దామోదర్, పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్, సిరిపురం నరసయ్య, తాటికొండ రవీందర్, పద్మశాలి సేవా సంఘం, పోపా, మహిళ, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని బేడా బుడగజంగల కాలనీ లో పోచమ్మ బోనాల సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి .వారి వెంట. మాజీ కౌన్సిలర్ దుర్గయ్య , కాంగ్రెస్ నాయకులు ద్యావర శ్రీనివాస్ , భూమా గౌడ్, వెంకటయ్య , మల్లేశం , కనకయ్య వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## అధికారులు సమయపాలన పాటించాలి

దరఖాస్తులు పెండింగ్లో ఉంచరాదు

విధులలో నిరక్ష ్యం వహించిన అధికారులపై చర్యలు

అదనపు కలెక్టర్ బిఎస్ లతా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అధికారులు ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ రేట్ లోని ఉన్నమొత్తం ఆఫీసులను శుక్రవారం అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం రోజున ఆల్ డిపార్ట్మెంట్ ఆఫీసులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత. అధికారులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలి పరిశీలించారు. పెండింగ్ లో ఉన్నటువంటి ఫైలను వెంటనే పరిష్కరించాలి అలాగే ప్రజావాణిలో దరఖాస్తులను పెండింగ్ ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సమయపాలన తప్పకుండా పాటించాలని. అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ బిఎస్ లత. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో సెక్షన్ సూపరెండెంట్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## పి ఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో బోనాల పండుగ ఉత్సవాలు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని పి.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున బోనాల పండుగ మరియు ఆషాడ మాసం గోరింటాకు ఉత్సవాలను ప్రధానోపాధ్యాయులు గా విధుల నిర్వహిస్తున్న జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద పండుగ బోనాల పండుగ, మరియు ఆషాడ మాసంలో జరుపుకునే గోరింటాకు ఉత్సవాల చరిత్ర సంస్కృతి గురించి విద్యార్థులకు అవగాహన చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు వేషధారణతో బోనాలతో చురుకుగా ఉత్సాహంతో ఆనందంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి ,బి.స్వరూప,బి లలిత, బి. మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండలంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో తిరిగితే కఠిన చర్యలు :ఎస్. ఐ రాజు.**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎస్ ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ సూచనలతో శుక్ర వారం రోజున మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన, ఎస్.ఐ రాజు. నెంబర్ ప్లేట్ బండి పత్రాలు సరిగ్గా లేని వాహనాలను గుర్తించి, వారికిని కౌన్సెలింగ్ నిర్వహించి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకపై మండలంలో వాహన దారులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని పేర్కొనడం జరిగింది.

## కేడీ సి సి బ్యాంక్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అక్షరాస్యత కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ కల్లెడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకొని కే డీ సి సి బ్యాంక్ జగిత్యాల శాఖ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా బ్యాంక్ సేవలు పొధుపు ఖాతాలు సైబర్ సెక్యూరిటి ఆర్థిక విధానాలు విధ్యార్థులకు అవగాహన కల్పించారు ఇంధులో బాగంగా పాక్స్ కల్లెడ చైర్మెన్ అన్నమనేని సందీప్ రావు ఆధ్వర్యం లో విధ్యార్థులకు నొట్ బుక్స్ పెన్నులు పంపిణీ చెయడం జరిగింది అలాగే కేడీసీసీ బ్యాంక్ చైర్మెన్ కొండూరి రవిందర్ రావు జన్మధినం సంధర్బంగా పాక్స్ కల్లెడ చైర్మెన్ అన్నమనేని సందీప్ రావు తన ఒక నెల గౌరవ వేతనం పాఠశాల కు అందజేశారు

## విజయవంతంగా ముగిసిన విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రైతు వేదికలో శుక్రవారం రోజు జరిగిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిస్కారవేదిక సభలో రాయికల్, సారంగపూర్, బీర్పూర్ మండలం లో ని వినియోగదారుల నుండి ఫిర్యాదులను విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక విజయవంతంగా జరిగిందని ఏయ్ శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల కోసం నిర్వహించిన వేదికలో మొత్తంగా 10 దరఖాస్తుల వరకు వచ్చినట్టు వచ్చిన దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. ఫిర్యాదులు స్వీకరించిన దరఖాస్తులలో అధిక బిల్లు లు వచ్చినవి 5, అదనపు ట్రాన్స్ఫార్మర్ ల గురించి 2, పేరు మార్పిడి 1 మరియు షిఫ్టింగ్ గురించి 3 వరకు దరఖాస్తులు వచ్చినవి అని తెలిపినారు. ఫిర్యాదులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటికీ సంబందించి సందేహాలను నివృత్తి చేసి పెను వెంటనే దరఖాస్తుదారుల సమస్యలకు పరిష్కారం చూపించి పరిస్కారం చేయడం జరిగిందని తెలిపారు. పరిష్కారం చూపని వాటిలో మిగతా వాటిని త్వరలో పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొవాలని విద్యుత్ సిబ్బంది కి తగు సూచనలు చేసారు. రైతులు మోటార్ ల కు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. మండలలో విద్యుత్ అధికారాలను నిరంతరం పనిచేస్తున్నారని విద్యుత్కు సంబంధించిన సమస్యలు ఫిర్యాదులు చాలా తక్కువగా వచ్చాయని ఈ సందర్భంగా విద్యుత్ ఇంజనీర్లు లైన్మెన్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల నారాయణ చైర్ పర్సన్ గ, సలంద్ర రామకృష్ణ మెంబర్ టెక్నికల్, మరిపెల్లి రాజగౌడ్ 4వా మెంబెర్ సి క్యూ ఆర్ ఎఫ్,సుదర్శన్ ఎస్.ఈ, రాజిరెడ్డి డి.ఈ, తిరుపతి ఎస్ ఏ ఓ, సింధూరశర్మ ఏ డి ఈ, శంకర్ ఏ ఏ ఓ , శ్రీనివాస్ ఏ. ఈ, ప్రవీణ్ ఏ.ఈ, నవీన్ ఏ.ఈ, రాజేశం ఏ.ఈ , మరియు రాజు సబ్ ఇంజనీర్, రాకేష్ సబ్ ఇంజనీర్,మరియు సబ్ ఇంజనీర్ లు సంతోష్, శ్రీనివాస్, వేణు, లైన్మెన్ సతీష్, ఎస్ ఎల్ ఐ లు, ఎల్ ఐ , ఎల్ .ఎం మరియు ఏ ఎల్ ఎం ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...



## అన్ని క్యాడర్లలో బదిలీలతో కూడిన పదోన్నతులు ప్రభుత్వం చేపట్టాలి

– తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్

బీర్ పూర్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నేని రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ 202526 బీర్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బీర్పూర్ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను పర్యటిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల పట్ల చర్చిస్తూ ప్రభుత్వం వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న డిఏలు ప్రకటించాలని పిఆర్సి ని పూర్తిస్థాయిలో అమలు పరచాలని ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుపరచాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో కొనసాగించాలని బదిలీలతో కూడిన పదోన్నతులు అన్ని కేడర్ల వారిగా ఇవ్వాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని పాఠశాలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలని స్కావెంజర్ జీతాలు పెండింగ్లో ఉన్నవి మంజూరు చేయాలని ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర బాధ్యులు పూర్ణచందర్ బీర్పూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భోయిని చంద్రశేఖర్ మ్యాన రమాదేవి జిల్లా బాధ్యులు చుక్క కిరణ్ కుమార్ , మంద మధుకర్,వడకపుపురం వంశీ సమావేశంలో తపస్ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తెలిపారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

– సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముభారక్ చెక్కులు పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణం, మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు రూ.51,05,916 విలువజేసే కల్యాణ లక్ష్మి ్మ, షాదిముబారక్ చెక్కులను, అదేవిధంగా 417 మంది లబ్దిదారులకు 1,83,52,500 రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పని చేస్తుందని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని, కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రిలో అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, గుజ్జుల కుమార్, నూగిల్లా మల్లయ్య, బండారి రామ్మూర్తి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.